# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 25, నవంబర్ 2024 | 16 పేజీలు


## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎట్టకేలకు మోక్షం



### తీరిన మంత్రి శ్రీధర్‌బాబు చిరకాల కోరిక

### రూ.571.57 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

### 45వేల ఎకరాలకు అందనున్న సాగునీరు

మంథని – ప్రభాతవార్త: మంథని నియోజకవర్గమును సాగునీటి తాగునీటి సమస్యను తీర్చే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక కృషితో రూ. 571.57కోట్లు ప్రభుత్వంచే మంజూరు చేయించి నియోజకవర్గంలోని 5మండలాల ప్రజలకు తాగునీరు సాగునీటి సమస్యలేకుండా శాశ్వత పరిష్కారం చూపి తన చిరకాల కోరికను నేరవేర్చుకున్న మంత్రి శ్రీధర్‌బాబును మంథని ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.

2లో...

# మద్యం దుకాణాల్లో రోజువారీ లెక్కలు లేవు



## నెలవారీ తనిఖీలు లేవు

## ఎక్సైజ్ అధికారుల అవినీతికి అంతులేదు

2 లో..

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: తనిఖీలు ఉండవు, పర్యవేక్షణ అంతంతమాత్రమే...ఇంకేముంది మద్యం వ్యాపారం జిల్లాలో జోరుగా కొనసాగుతోంది. కరీంనగర్ జిల్లాలో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం పుణ్యమా అని మద్యం వ్యాపారం నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా వ్యాపారులు నిర్వహిస్తున్నారు. నిబంధనలు అధిక్రమించి వ్యాపారం నిర్వహించడమే కాక ఎక్సైజ్ శాఖ నిబంధనల మేరకు స్టాక్ వివరాలు నమోదు చేయకుండానే వ్యాపారం కొనసాగిస్తున్నారు. దుకాణాల్లో నిలువ చేసిన మద్యంతో పాటు విక్రయించిన మద్యం ప్రతిరోజు నమోదు చేసేందుకు రిజిస్టర్ నిర్వహించాల్సి ఉంటుంది. కానీ అవేమీ మద్యం దుకాణాల్లో కానరావడం లేదు. రెండు ఏళ్ల కాలానికి మద్యం దుకాణాలు కేటాయింపులు జరిగి, ఏడాది పూర్తికావస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క వ్యాపారి రిజిస్టర్ నిర్వహించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ..ఏడాది గడుస్తున్న మద్యం వ్యాపారుల అక్రమాలపై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వెనక చర్చనీయాంశం అయ్యింది. ప్రతిరోజూ రిజిస్టర్ నిర్వహణ చేయకపోవడం ఒక ఎత్తైతే, ప్రతినెల తనిఖీలు నిర్వహించాల్సిన అబ్కారీ శాఖ అధికారులు మద్యం దుకాణాల వైపు కన్నెత్తి చూడడం లేదు ఫలితంగా వ్యాపారులు డ్యూటీ పెయిడ్ మద్యం చాటున నాన్ డ్యూటీ పేడ్ మద్యం కూడా విక్రయిస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అమ్మాయిల ఆత్మరక్షణలో

# అవినీతి

### పూర్తిగా వేతనం చెల్లించని విద్యాధికారులు

### జీతం అడిగితే రెన్యువల్ చెయ్యం అంటూ బెదిరిస్తున్న జిల్లా విద్యాధికారి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యాశాఖలో అవినీతి రాజ్యమేలుతుంది. సమగ్ర శిక్ష రాజన్న సిరిసిల్ల జెండర్ మరియు ఈక్వాలిటీ ఆత్మ రక్ష పరిక్షణ,సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఆడపిల్లలకు కరాటే నేర్పించాలి.

2 లో..





## అబద్దాలకోరు సీఎం రేవంత్

### ఆయనకు డబుల్ పి.హెచ్.డి ఇవ్వాలి

### మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దేశంలో, రాష్ట్రంలో విశ్లేషణాత్మకమైన విజ్ఞానంలో యూనివర్సిటీలు డాక్టరేట్లు, పి. హెచ్.డిలు ప్రదానం చేస్తుంటారు.

10లో...




2లో...

### డిఈ కమిషన్ల బాగోతం

# కరెంట్ డిఈ భలే ఖతర్నాక్

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: ముడుపులు, కమిషన్ల కక్కుర్తి ఆ శాఖను వదలడం లేదా అంటే అవును అనే సమాధానం అక్కడ వినిపిస్తోంది.... ఆ శాఖ పేరులో షాక్ ఉంటే బహుశా ఎవరు టచ్ చెయ్యరు అనుకుంటున్నారేమో.. అందుకే అవినీతి, అక్రమాలకు తెరలేపారు.

# మద్యం దుకాణాల్లో రోజువారీ లెక్కలు లేవు

మొదటి పేజీ తరువాయి..

ఇదంతా అధికారులు కనుసన్నల్లో నడుస్తున్న..... వ్యాపారుల అడుగులకు మడుగులోత్తుతున్న అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు.

**నిబంధనలు పాటించని మద్యం వ్యాపారులు:**

వ్యాపారులకు, మద్యం దుకాణాలు కేటాయించిన తర్వాత ప్రారంభ రోజు నుంచి వ్యాపారులు కచ్చితంగా నిబంధనలు అమలు చేయాల్సి ఉంటుంది. మద్యం దుకాణాల లైసెన్సు దక్కించుకున్న వ్యాపారులు డబ్బు చెల్లించి, వ్యాపార నిర్వహణకు సంబంధించి నిబంధనల ఒప్పంద పత్రంపై సంతకం చేసిన తర్వాతే మద్యం దుకాణం తెరిచేందుకు అనుమతులు ఇస్తారు. కానీ కరీంనగర్ జిల్లాలో అధికారులకు వ్యాపారులకు ఈ నిబంధనలు ఏవి వర్తించవు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. నిర్ణీత స్థలంతో పాటు స్టాక్ నిల్వ చేసేందుకు గోదాం, పర్మిట్ రూమ్ అన్నీ కూడా నిబంధనలకు లోబడే వ్యాపారం నిర్వహించాల్సి ఉంటుంది. అయితే కరీంనగర్ జిల్లా పరిధిలో ఈ నిబంధనలు ఏవి అమలు కావడం లేదు. మద్యం దుకాణాలు ఒక చోట, గోదాములు మరోచో టనిర్వహిస్తుండగా పర్మిట్ రూమ్ నిబంధనలు మాత్రం హద్దు మీరి నిర్వహిస్తున్నారు. ఇక మద్యం దుకాణాలు నరుకు నిల్వ వివరాలు, విక్రయ వివరాలు ప్రతిరోజు నమోదు చేసి ఎక్సైజ్ అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది కానీ ఎక్కడ రిజిస్టర్ల నిర్వహణ అమలు కావడం లేదు. తప్పనిసరిగా మద్యం దుకాణాల్లో స్టాక్ వివరాలు, ధరల వివరాలతో పాటు మైనర్లకు మద్యం విక్రయించకూడదన్న బోర్డులు ప్రదర్శించాల్సి ఉంటుంది. అధికారుల ఆమ్యామ్యాల మత్తు మూలంగా మద్యం వ్యాపారులు ఇవేవీ నిర్వహించకుండానే వ్యాపారం చేసుకుంటున్నారు.

**దుకాణాల వైపు కన్నెత్తి చూడని అధికారులు:**

జిల్లా కేంద్రంలో మద్యం వ్యాపారులు కనీస నిబంధనలు



పాటించకుండా వ్యాపారం కొనసాగిస్తున్న. ఎక్సైజ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. లక్ష్యం మేరకు మద్యం దిగుమతి చేసుకొని విక్రయాలు చేస్తున్నారా లేదా అనే పట్టింపే తప్ప కనీస నిబంధనలు పాటించని మద్యం వ్యాపారులపై చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.. కనీసం నెలకు ఒకసారి అయినా అధికారులు మద్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, లెక్కలు చూడాల్సి ఉన్న. ఏసీ గదిలో కూర్చుని వారి లెక్కల వివరాలు మాత్రమే చూసుకుంటున్నారు. కరీంనగర్ జిల్లా నుండి ఎలాగైనా బదిలీపై వెళ్ళిపోయి, భారీగా ఆదాయం వచ్చే ప్రాంతాల్లో పోస్టింగ్ ల కోసం ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రయత్నాలు కూడా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం..ఈ విషయమై వివరణ కోరేందుకు జిల్లా ఎక్సైజ్ అధికారిని,ఫోన్ లో సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.. ఆ అధికారి కూడా కరీంనగర్ నుంచి బదిలీపై వెళ్లేందుకు ప్రయత్నం ముమ్మరం చేసినట్లు సమాచారం.

# కరెంట్ డిఈ భలే ఖతర్నాక్

మొదటి పేజీ తరువాయి..

ముడుపుల కోసం కక్కుర్తి పడుతూ తోటి ఉద్యోగులతో పాటు కాంట్రాక్టర్లను సైతం మూడు చెరువుల నీళ్ళు తాగిస్తున్న ఆ డీఈ అక్రమాల చిట్టా విప్పితే అంతా ఇంతా కాదు మరి....కరీంనగర్ సర్కిల్ తెలంగాణ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిజిఎన్పిడిసియల్) డీఈ అక్రమాల,అవినీతి గోల్ మాల్ అంతా ఇంతా కాదు....తవ్విన కొద్ది అసలు ముగియని ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి.. ఈ మధ్య కాలంలోనే విద్యుత్ శాఖలో బదిలీలు జరిగాయి...అందులో కూడా ఆయనే పెద్దన పాత్ర పోషించి భారీగా అవినీతికి తెరలేపినట్లు విమర్శలు సైతం ఉన్నాయి...అంతటితో ఆగకుండా విద్యుత్ శాఖలో బదిలీలు అయిన అసిస్టెంట్ ఇంజనీర్లకు ఎంబుక్ (మేజర్ మెంట్ బుక్) లు ఇవ్వకుండా,అతని వద్దే పెట్టుకొని కమిషన్లు ఇవ్వాలని, అప్పుడే ఎంబుక్ ఇస్తాను అని చెప్పుండటం గమనార్హం.. ఎం బుక్ లు ఇవ్వని డిఈ: ఇటీవలే బదిలీపై వెళ్లిన విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఎంబుక్ రికార్డు పూర్తిస్థాయిలో ఇవ్వకుండా డిఈ తనవద్దే పెట్టుకున్నారు..అంతటితో ఆగకుండా వర్క్ ఆర్డర్లలో ఉన్న బిల్స్ లో మూడు నుంచి ఐదు శాతం కమిషన్ ఇస్తేనే, మేజర్ మెంట్ రికార్డులు ఇస్తాను అని చెప్తున్నట్లు విశ్వసనీయ సమాచారం...గతంలో చేసిన పనుల వివరాలు ఎంబుక్ లో ఎఈ లు రాయాల్సి ఉంటుంది..అప్పుడే ఆ వర్క్ ఆర్డర్లు క్లోజ్ అవుతాయి...ఒకవే ళ ఆ వర్క్ ఆర్డర్లు క్లోజ్ కాకపోతే అసిస్టెంట్ ఇంజనీర్ల జీతాలు ఇవ్వరు,కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు కూడా జరుగదు....దీంతో జీతాల కోసం ఉద్యోగులు,బిల్లుల కోసం కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు..సుమారు జిల్లాలో 40 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు సంబధించిన సుమారు 4000 వర్క్ ఆర్డర్లు క్లోజ్ కావాలంటే వారు గతంలో చేపించిన వర్క్స్ ఎం బుక్ లో నమోదు చెయ్యాల్సి ఉంటుంది...కానీ విద్యుత్ ఏఈ లకు, గత నాలుగు నెలలుగా డిఈ ఎంబుక్ లు ఇవ్వకుండా అతని వద్దే పెట్టుకున్నట్లు సమాచారం...ఇటీవలే విద్యుత్ శాఖలో బదిలీలు కూడా జరిగిన విషయం తెలిసిందే..బదిలీలపై ఎఈ లు



వెళ్లిన రెండు రోజుల తర్వాత కొన్ని ఎంబుక్ లు మాత్రం డిఈ ఇచ్చినట్లు సమాచారం....కానీ అధిక మొత్తంలో ఎంబుక్ ఇవ్వకుండా డిఈ కమిషన్ల కోసం తనవద్దే పెట్టుకోవడంతో బదిలీపై వెళ్లిన ఎఈ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది.. అంతేకాకుండా పనులు చేసిన కాంట్రాక్టర్ల దగ్గరి నుండి కమిషన్లు అడుగుతూ వారికి కూడా బిల్లులు రాకుండా చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.... ఇంతా బరితెగించిన డిఈ పై,విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపితే పూర్తి నిజానిజాలు, అక్రమాల చిట్టా బయటపడే అవకాశం ఉందని, అటూ ఉద్యోగులు,,ఇటూ కాంట్రాక్టర్లు చర్చించుకుంటున్నారు....ఇ ప్పటికే చేసిన పనులకు విద్యుత్ శాఖలో బిల్లులు సకాలంలో మంజూరు కాక నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తుందని కాంట్రాక్టర్లు ఆందోళన చెదుతుండగా,ఈ విషయంతో మూలిగే నక్కపై తాటికాయ పడినట్టైందని ఆందోళన చెందుతున్నారు....ఈ విషయంపై సదరు డిఈని వివరణ కోరేందుకు పోన్ లో సంప్రదించగా, ఎంబుక్ లు తనవద్ద పెట్టుకోలేదని సమాధానమిచ్చారు.

# అమ్మాయిల ఆత్మరక్షణలో అవినీతి

మొదటి పేజీ తరువాయి..

ఆడపిల్లల ఆత్మరక్షణ కోసం గత సంవత్సరం ప్రభుత్వం నిధులు కేటాయించింది. ప్రతి ఎంపిక చేయబడ్డ ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిలకు కరాటే నేర్పించాలి.దీనికోసం జిల్లాలో ఉన్న కరాటే మాస్టర్లను నియమించారు.ఒక్క కరాటే మాస్టర్ కు మూడు స్కూల్స్ కేటాయించారు.జిల్లాలో సుమారుగా 35 మంది కరాటే మాస్టర్లను నియమించారు.మూడు నెలల సమయంలో వారంలో 3 క్లాసులు,నెలలో 12 క్లాసులు విద్యార్థినీలకు కరాటే నేర్పించాలి.వీరికి చిన్న వేతనం కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత సంవత్సరం 76 స్కూలకు కరాటే శిక్షణ కోసం అనుమతి పొందాయి.ఈ సంవత్సరం 139 స్కూల్లకు అనుమతి లభించింది.ఒక్కో స్కూలుకు కరాటే మాస్టర్ కు రూ.5000/ శిక్షణ ఇచ్చినందుకు ఇస్తారు. గత సంవత్సరం 76 స్కూల్లకు అంటే రూ.3,80,000, ఈ సంవత్సరం 139 స్కూల్లు అంటే ఒక్క స్కూలుకు రూ.5000/ చొప్పున సుమారు రూ.7 లక్షల వరకు మంజూరయ్యే అవకాశం ఉంది. మరి ఈ కరాటే నేర్పించే మాస్టర్లకు పూర్తిస్థాయిలో వేతనం ఇవ్వకుండా స్కూల్ హెడ్మాస్టర్లు జిల్లా విద్యాధికారి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అని కరాటే మాస్టర్స్ ఆవేదన చెందుతున్నారు. పూర్తిస్థాయిలో కరాటే క్లాసులు చెప్పిన పిల్లలకు ఏమైనా నీ తరుపున ఇవ్వాలంటూ కరాటే మాస్టర్ లను ఇబ్బందులకు గురి చేస్తూన్నారు. రూ.5000/ లో సగం డబ్బులు పట్టుకొని ఇస్తున్నారు.కొందరికి వచ్చే సంవత్సరం రెన్యువల్ చేయాలా వద్దా అంటూ డబ్బులు ఇవ్వలేదు. మరికొందరికి పూర్తిగా డబ్బులే ఇవ్వలేదు.ఇప్పుడు మళ్లీ ప్రభుత్వం నుంచి దరఖాస్తు చేసుకోమని ఆర్డర్ వచ్చింది. ఆడపిల్లల ఆత్మస్థైర్యం కోసం ఇలా కరాటే నేర్పించే చాలీచాలని వేతనంతో నేర్పిస్తున్న గురువులకు గుండు సున్న వస్తుంది. పెట్రోల్ ఖర్చులకి సరిపోవడం లేదని అంటున్నారు.అయినా విద్యార్థినిల కోసం మాకు వచ్చిన విద్యను నేర్పిస్తున్నామంటున్నారు. జీతం అడుగుతే ఎక్కడ మళ్లీ రెన్యువల్ కాదు అంటూ భయపడుతున్నారు.ఎక్కువగా మాట్లాడుతే జిల్లా విద్యాశాఖ అధికారులని కలవండి అని అంటున్నారు అనీ అన్నారు. పాత విద్యాశాఖ అధికారికి తెలియకుండా జరిగిందా..! అని గుసగుసలాడుతున్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులను గుర్తించి వారి వేతనం ఇప్పించాలని అంటున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇలాంటి సంఘటనలకు విద్యాశాఖలో అవినీతి కి అంతే లేకుండా పోతుంది.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎట్టకేలకు మోక్షం

మొదటి పేజీ తరువాయి..

- తీరిన మంత్రి శ్రీధర్‌బాబు చిరకాల కోరిక
- రూ.571.57 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- 45వేల ఎకరాలకు అందనున్న సాగునీరు



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గమును సాగునీటి తాగునీటి సమస్యను తీర్చే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక కృషితో రూ. 571.57కోట్లు ప్రభుత్వంచే మంజూరు చేయించి నియోజకవర్గంలోని 5మండలాల ప్రజలకు తాగునీరు సాగునీటి సమస్యలేకుండా శాశ్వత పరిష్కారం చూపి తన చిరకాల కోరికను నేరవేర్చుకున్న మంత్రి శ్రీధర్‌బాబును మంథని ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు శంఖుస్థాపన జరుగగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్నకాళేశ్వరం ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేయగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం శ్రీధర్‌బాబు పది సంవత్సరాలు పోరాటం చేసి తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 571.57కోట్లు మంజూరు చేయించి మంత్రి శ్రీధర్‌బాబు తన చిరకాల కోరికను నెరవేర్చుకున్నట్లు అయింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మహదేవపూర్, కాటారం, మహాముత్తారం, మల్హర్, పలిమెల మండలాలకు చెందిన 45వేల ఎకరాల వ్యవసాయ భూమి సస్యశ్యామల మవుతుంది. అదేవిధంగా ఈ ప్రాజెక్టునుండి అర టిఎంసి నీటిని తాగునీటి సరఫరా కోసం ఉపయోగించనున్నారు. గోదావరి నుండి అప్రోచ్ కెనాల్‌ద్వార నీటిని తరలించి కన్నెపల్లి వద్ద 1వ పంప్‌హౌజ్ ద్వార 4.2టిఎంసిల నీరు దిగువన 2వ పంప్‌హౌజ్‌కు నీరు సరఫరా అవుతుంది. ఇక్కడి నుండి మందిరం చెరువు, ఎర్రచెరువుకు నీరు సరఫరా అవతుంది. మిగిలిన నీరు కాటారంలో ఏర్పాటు చేసే రెండవ పంప్‌హౌజ్ ద్వార గారెపల్లి, పోలారం, తాండ్ర, యోల్లాపూర్, కొత్తపల్లి,రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మళ్లపల్లి,వీరాపూర్, గూడూరు చెరువులకు గోదావరి జలాలు చేరేవిధంగా ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నారు. కాగా ఈ ప్రాజెక్టును రానున్న రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి చెరువుల ద్వార సాగునీరు అందించే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మంథని నియోజకవర్గం పూర్తిస్థాయిలో సస్యశ్యామలంగా మారుతుంది. మానేరు ఇవతల ఉన్న మంథని నియోజకవర్గంలోని మండలాల్లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వార 24 మైనర్ కాలువల ద్వార పలు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వార 28,800 ఎరాలకు సాగునీరు అందుతుండగా ప్రస్తుతం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార 45వేల ఎకరాలకు సాగునీరు అందతుంది. దీనితో మంథని నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలంగా మారబోతుంది.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా: రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**

మంథని నియోజకవర్గంలోని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిదులు మంజూరుచేసి పూర్తి చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ571.57 కోట్లు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పక్కన పెట్టి ఈ ప్రాంతానికి ఏలాంటి ఉపయోగం లేని కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేసి అన్నివిధాలుగా మంథని నియోజకవర్గాన్ని నష్టపరిచిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పలు మార్లు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయాలని వినతిపత్రాలు ఇచ్చినప్పటించుకోలేదని అసెంబ్లీలో సైతం మాట్లాడిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజాప్రభుత్వం తిరిగి చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును రానున్న రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తుందని ఆయన అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయటానికి అవసరమైయ్యే నిదులు రూ571.57కోట్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు



తెలిపారు.

# బోనస్ కొరకు నేడు కార్మికుల మహాధర్నా

**- కార్మికుల విధుల బహిష్కరణ**

**- ఉత్పత్తికి అంతరాయం**

పాలకుర్తి ప్రభాతవార్త:



చిలికి చిలికి గాలి వానగా మారినట్టు బోనస్ చిచ్చు ధర్నాకు విధుల బహిష్కరణకు దారితీసింది. రెండు కార్మిక సంఘాలు గొంతెత్తి మెరుగైన బోనస్ కొరకు యాజమాన్యానికి విజ్ఞప్తి చేసినప్పటికీ వారి విజ్ఞప్తులన్నీ అమలుకు నోచుకోలేదు. దీంతో యాజమాన్య వైఖరి పట్ల ఆగ్రహంతో కంపెనీలో ఉన్న రెండు కార్మిక సంఘాలు అటు గుర్తింపు కార్మిక సంఘం, ఇటు కాంట్రాక్టు కార్మిక సంఘం సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగింది. దీంతో నేడు కంపెనీ ప్రధాన ద్వారం ముందు వందలాది మంది కార్మికులు ధర్నా కు దిగటంతో పాటు విధుల బహిష్కరణకు పాల్పడుతున్నారు. గత 50 సంవత్సరాల కంపెనీ చరిత్రలు ఎప్పుడు కూడా ఇలాంటి రోజు రాలేదు. రెండు కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపు ఇవ్వడం గతంలో ఎన్నడు జరగలేదు. తెగేదాకా లాగవద్దు అనేది తెలిసిన విషయం కానీ యాజమాన్యం మాత్రం బోనస్ విషయంలో తెగేవరకు లాగటానికి ప్రయత్నించడం పట్ల కార్మికుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి యాజమాన్యం నమ్మించి మాట మార్చిందని ధ్వజమెత్తుతున్నారు. ఇక కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి కూడా కార్మికుల సహనాన్ని పరీక్షించోద్దని తెగేవరకు లాగొద్దని యాజమాన్యానికి సూచించడం గమనార్హం. ఇంత జరుగుతున్న యాజమాన్యం మాత్రం తమ పని తాము చేసుకుంటూ వెళుతుంది. మెరుగైన బోనస్ 50,000ఇవ్వాలని కార్మిక సంఘాలు ముక్తకంఠంతో ఘోషిస్తుండగా అవేవీ పట్టనట్టుగా తమదైన పద్ధతిలో కార్మికుల ఖాతాల్లో యాజమాన్యం పర్మనెంట్ కార్మికులకు 30 వేల పైచిలుకు కాంట్రాక్టు కార్మికులకు 16000 వరకు డబ్బులు వేయడం జరిగింది. ఇది కాదని గతంలో ఇచ్చిన మాదిరిగా 50వేల పైచిలుకు ప్రతి కార్మికుడికి రావాల్సిందేనని కార్మిక సంఘాలు పట్టుబడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రెండు కార్మిక సంఘాలు ధర్నాకు పిలుపునివ్వడం విధుల బహిష్కరణ చేపట్టడం పారిశ్రామిక ప్రాంతంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. గుర్తింపు కార్మిక సంఘానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ నాయకత్వంలో బాధ్యతలు వహిస్తుండగా కాంట్రాక్ట్ కార్మిక సంఘానికి బీఆర్ఎస్ కు చెందిన ట్రేడ్ యూనియన్ నాయకుడు కౌశిక హరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రెండు కార్మిక సంఘాల నాయకులు కూడా చాలా సంవత్సరాలుగా కేశోరామ్ కంపెనీలో కార్మికులకు నాయకత్వం వహిస్తున్నారు. యాజమాన్యం ప్రతి అడుగుపట్ల వారికి క్షున్నమైన అవగాహన ఉన్నది. ఈ క్రమంలోనే వారు సమ్మెకు పిలుపునివ్వటం జరిగింది. మరోవైపు నేడు కార్మికులు చేపట్టిన విధుల బహిష్కరణ పట్ల యాజమాన్యానికి భారీ నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయి. ఎక్కడికక్కడ ఉత్పత్తి నిలిచిపోనున్నది. అయితే యాజమాన్యం కూడా ఎక్కడ కూడా ఉత్పత్తికి ఆటంకం రాకుండా ఆదివారం రాత్రికి నైట్ డ్యూటీ కి వచ్చే కార్మికులను లోపలనే ఉంచే ప్రయత్నాలను చేస్తుంది. వారందరికీ భోజనాలు ఇతర వసతులను ఏర్పాటు చేసి ఉత్పత్తికి ఆటంకం రాకుండా చర్యలు తీసుకుంటుందని వినబడుతుంది. మరి ఇలాంటి పరిస్థితుల్లో మరి కార్మికులు యూనియన్ తో కలిసి వస్తారా యాజమాన్యంతో నడుస్తారా అనేది వేచి చూడాలి.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

**- గాయపడిన వ్యక్తి మహ్మద్ ఉమర్**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనం, కారు ఢీకొనడంతో మహ్మద్ ఉమర్(18) అనే యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి గ్రామానికి చెందిన మహ్మద్ ఉమర్ తన ద్విచక్ర వాహనంపై అంబేద్కర్ చౌరస్త నుండి ఇందిరాచౌక్ వైపు వెళ్తుండగా, బస్టాండ్ ఏరియాలో రోడ్డు క్రాస్ చేస్తున్న కారును ఢీకొట్టడంతో మహ్మద్ ఉమర్ తీవ్రగాయాలయ్యాయని తెలిపారు. చికిత్స నిమిత్తం మహ్మద్ ఉమర్ను కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

### రెచ్చిపోతున్న కాపర్ వైర్ దొంగలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని వెంగళాపూర్ గ్రామంలో కాపర్ వైర్ దొంగతనం జరిగి రెండు రోజులు గడవక ముందే మండలంలోని చెందోళి,దట్నూర్ శివారులో ఉన్న వ్యవసాయ పొలాల వద్ద ఉన్న మోటార్ల కాపర్ వైరును దొంగలు ఎత్తుకెళ్లారని రైతులు తెలిపారు.మండలంలోని వెంగళాపూర్ గ్రామంలో వ్యవసాయ మోటార్ల వద్ద కాపర్ వైర్ దొంగతనం జరిగిన సంఘటన మరువక ముందే చందోళి,దట్నూర్ శివారులో గల రైతులకు చెందిన పొలాలలో మోటార్ల నుండి స్టార్టర్ వరకు గల వైర్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు.గత మూడు నెలల క్రితం చందోలికి చెందిన ఇద్దరు రైతుల మోటార్లు కూడా దొంగతనం జరిగినట్లు రైతులు తెలిపారు.ప్రస్తుతం శనివారం రాత్రి సుమారు చందోళికి చెందిన 15 మంది రైతుల మోటార్ల కాపర్వైర్లు దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.గ్రామానికి మంచి నీరందించే గ్రామ పంచాయతీ నల్లల బాయికి సంబంధించిన మోటార్ నుండి స్టార్టర్ వరకు గల వైరు కూడా పోవడం గమనార్హం.రైతులందరికీ చెందిన వైరు శనివారం రాత్రి దొంగతనానికి గురైనట్లు రైతులు తెలిపారు.ఆదివారం ఉదయం కరెంటు మోటార్ వద్దకు వెళ్లి మోటార్ పెట్టడానికి ప్రయత్నిస్తుండగా వైరు లేకపోవడంతో దొంగతనానికి గురైనట్లు గుర్తించారు.దొంగల వల్ల రాత్రిళ్లు మోటార్ పంపుల వద్ద నిద్రించాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.కాపర్ వైర్ దొంగల విషయంలో పోలీసులు నిఘా పెట్టి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

### దుబ్బాక రమేష్పై దాడి చేసిన వ్యక్తులకు రిమాండ్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం తిమ్మాపూర్కు చెందిన దుబ్బాక రమేష్పై గత బుధవారం దాడి చేసిన గుర్తు తెలియని దుండగులు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు దర్యాప్తు అనంతరం నిందితులు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.ఈ దాడిలో నిందితులు ఉపయోగించిన ఒక కారు ఒక స్కూటీని సీజ్ చేసినట్లు జగిత్యాల రూరల్ పోలీసులు సిఐ కృష్ణారెడ్డి,ఎస్సై సదకార్ తెలిపారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినీ మృతి

**-పాఠశాల నిర్లక్ష్యం అంటూ**

**బంధువుల ఆగ్రహం**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న ఒనపాక నిత్యశ్రీ (15), ఆదివారం తెల్లవారుజామున వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతి చెందినట్లు ఆమె తల్లిదండ్రులు కవిత, తండ్రి రవి తెలిపారు. నిత్యశ్రీ చాలా సంవత్సరాలుగా కస్తూర్బా పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది. ఈ విద్యాసంవత్సరం ఆమెకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ఈ నెల 21న విద్యార్థినీ ఇంటికి పంపించారు. జమ్మికుం టలోని ప్రైవేట్ ఆసుపత్రిలో తల్లిదం డ్రులు విద్యార్థినికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమె తెల్లకామెర్లు (పసకాలు) అయినట్లు వైద్యులు తెలపడంతో, వైద్యుల సూచనల మేరకు వరంగల్ ఎం జీఎం ఆసుపత్రికి తల్లి దండ్రులు వెంట పెటు కుని తీసుకెళ్లి అడ్మిట్ చేసారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు తెల్లకామెర్ల వ్యాధి మించిపోయిందని, మీరు గుర్తించలేదని, వైద్యం ఆలస్యం అయిందని, వారు శనివారం సాయం త్రమే తెలిపారు. దూరదృష్టవశాత్తు విద్యార్థినీ నిత్యశ్రీ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. ఈ విషయం తెలుసు కున్న పాఠశాల ప్రిన్సిపల్ ముందస్తుగా స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాఠశాల వద్ద ఎవరు కొత్త వ్యక్తులు లోనికి రాకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసారు. పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్లనే విద్యార్థినీ నిత్యశ్రీకి ఆరోగ్యం క్షీణించిపోయిందని, వారు పట్టించుకోలేదని ఆరోపణలు చేస్తూ, ఆమె తల్లిదండ్రులు, బంధువులు పాఠశాల ప్రిన్సిపల్ నిర్లక్ష్యమని, జమ్మికుంట పాఠశాల వద్దకు తీసుకువస్తున్నారన్న మందస్తు సమాచారంతో పాఠశాల ప్రిన్సిపల్ సుప్రియ, మరికొంత మంది ఉపాధ్యాయులు ఎంజీఎం ఆసుపత్రి వద్దకు వెళ్లి సంప్రదింపులు జరిపి, నేరుగా విద్యార్థినీ స్వగ్రామం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అమ్మమ్మ ఊరు కేశవపూరానికి తరలించే ఏర్పాట్లు చేసారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న జిల్లా విద్యాధికారి జనార్ధన్రావు కస్తూర్బా పాఠశాల సందర్శించి జరిగిన సంఘటనపై విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ జరిగిన విద్యార్థినీ నిత్యశ్రీ మృతిపై పాఠశాల ప్రిన్సిపల్ సుప్రియ నిర్లక్ష్యం వల్లనే తన కూమార్తె మృతి చెందిందని తండ్రి ఒనపాక రవి జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ వరంగంటి రవి తెలిపారు.

### నూతనంగా నియమించబడ్డ పశువైద్య అధికారులకు సన్మానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖలో శనివారం నూతనంగా జగిత్యాల జిల్లాకు నియమింపబడ్డ పశువైద్య అధికారులకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేయడం జరిగిందని జగిత్యాల జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్ డా.భోగిరి నరేష్,పశువైద్యులను ఉద్దేశించి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా.రాజేంధం రెడ్డి,జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డా.శ్రీనివాస్,కోశాధికారి డా.సునీల్,ఉపాధ్యాక్షులు డా.హిమజ,జాయింట్ సెక్రెటరీ డా.అశోక్,జిల్లా పశువైద్య అధికారులు అందరు పాల్గొన్నారు.



## జల్సాలకై దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

**- వివరాలను వెల్లడించిన వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను గోదావరిఖని వన్టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం గోదావరిఖని వన్టౌన్ పోలీస్ స్టేషన్లో అరెస్ట్ వివరాలను వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి వెల్లడించారు. రమేష్ నగర్కు చెందిన ఐత వెంకటేష్ అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రెండు బంగారం బ్రాస్లెట్స్, జత వెండి పట్టీలు, రెండు జతల వెండి కడియాలు, రెండు వెండి గొలుసులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గోదావరిఖని ఏరియాలో అవసరమున్న వారికి కారు నడుపుతూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ తాగుడుకు అలవాటు పడి డబ్బుల కోసం ఇతరుల వద్ద అప్పులు చేశాడని, అప్పులు తీర్చడం కోసం దొంగతనాలు చేశాడని తెలిపారు. కారు నడుపుతున్న సందర్భంలో మధ్యాహ్నం వేళల్లో తాళం వేసి ఉన్న ఇండ్లను గమనిస్తూ రాత్రి సమయాల్లో ఆ ఇండ్లలోకి చొరబడి దొంగతనాలకు పాల్పడ్డాడని, దొంగిలించిన ఆభరణా లను అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేశాడని తెలిపారు. ఇదే మాదిరిగా ఈ నెల 14న ద్వారకానగర్కు చెందిన చిలకలపల్లి రమేష్ అనే సింగరేణి ఉద్యోగి తన కుటుంబ సభ్యులతో కలిసి పెళ్లి వేడుకల్లో పాల్గొనేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లగా ఇంట్లో చొరబడి నాలుగు తులాల బంగారు, 30 తులాల వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లాడని, బాధితుని ఫిర్యాదుతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వెంకటేష్ను పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి దొంగిలించిన ఆభరణాలను స్వాధీనం జైలుకు పంపించినట్లు తెలిపారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ భూమేష్, కానిస్టేబుల్ క్రైమ్ టీమ్ శ్రీనివాస్, వెంకటేష్లను అభినందించారు.



# బాధితులకు డబ్బులు చెల్లించాలని సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త



సహారా ఇండియా బాధితులకు డబ్బులు చెల్లించాలని కోరుతూ పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయ ఆవరనలో సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సహారా ఇండియా బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.పుజిత మాట్లాడుతూ దేశంలో 13కోట్ల మంది ఖాతాదారులకు డబ్బులు 80లక్షల కోట్ల రూపాయలు చెల్లించకుండా సహారా ఇండియా ప్రభుత్వం కాలయాపన చేస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఖాతాదారునికి నయా పైసతోసా చెల్లిస్తామని బహిరంగ సభలో చెప్పినటువంటి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా అధికారం వచ్చాక సహారా ఇచ్చిన హామిని నీటి మూటగా చేశారన్నారు. సుప్రీంకోర్టు కేసు పేరు మీద ప్రభుత్వం పట్టించు కోకుండా నిర్లక్ష్య వైఖరిగా వ్యవహరి స్తుందని దుయ్యబట్టారు. మార్చ్ 2023లో పోర్టల్ ద్వారా చెల్లిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పత్రికా ముఖ ంగా ఖాతా దారులు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని ప్రకటన ఇస్తే దేశంలో నాలుగు కోట్ల మంది ఖాతాదారులు దరఖాస్తులు చేసుకుంటే కేవలం 3వందల కోట్ల రూపాయాలు మాత్రమే ఖాతాదారులకు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో ఎన్నో అవసరాలకు పనికొస్తాయని కొండంత ఆశతో ఖాతాదారులు పొదుపు చేసుకుంటే ఏ అవసరానికి పనికి రాకుండా డబ్బులు పోయాయన్నారు. అనంతర ం ప్రధాన కార్యదర్శి బాలయ్య మాట్లాడుతూ గత పార్లమెంట్ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బాండ్లు తెచ్చుకొండి డబ్బులు ఇచ్చే బాధ్యత నాదని, పార్లమెంట్ సభల సాక్షిగా చెప్పినటువంటి ఆర్థిక శాఖ మంత్రి ఈ రోజుల ఎవరికీ ఇవ్వకుండా ఊరికే ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ప్రభుత్వం, కోర్టు సహారా ఇండియా కంపెనీ ఆడుతున్న నాటకంలో 13కోట్ల ప్రజలు బలైపోతున్నారన్నారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ పోర్టల్ ద్వారా ఇస్తామని ప్రజల్ని మభ్యపెడుతుందని, పిల్లల పెండ్ల కోసం నిర్మాణం కోసం చదువుల కోసం పనికి వస్తాయని పొదుపు చేసుకుంటే ఏ పనికి రాకుండా పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల గణేష్, ముత్యాల నరేష్, రామస్వామి, నారాయణ, శ్రీనివాస్, రాజ్‌కుమార్, పురుషోత్తం, గంగాధర్, ప్రభాకర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ గెలుపు యావత్ భారతదేశం హర్షిస్తుంది

-పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

-జార్ఖండ్ గెలుపు,ప్రియాంక ఘన విజయంపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాహుల్‌కు తోడుగా,అండగా నిలిచేందుకు వయనాడ్ నుంచి 4 లక్షల పైచిలుకు అత్యధిక మెజార్టీతో ప్రియాంక గాంధీ గెలుపొందడం, కేవలం కాంగ్రెస్ పార్టీయే కాకుండా యావత్ భారతావనే హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుండడం సంతోషకరమని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద జార్ఖండ్ రాష్ట్రంలో ఇండియా కూటమి గెలుపు,ప్రియాంక గాంధీ భారీ మెజార్టీతో గెలవడంపై జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మధ్యలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి,కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే తమ అధికారకాంక్షకు ప్రతీకగా మోదీ వ్యవహరిస్తున్న తీరును పరిగణలోకి తీసుకుంటు న్నామన్నారు. మహారాష్ట్రంలో ఎన్డీయే కూటమి గెలుపు ప్రజాస్వామ్య బద్దంగా జరిగిన ఎన్నికగా తాము భావిం చడం లేదన్నారు.అదానీ పెట్టుబడులతో మోదీ ఓటర్లను ప్రభావపెట్టి గెలిచారే తప్ప,ప్రజాస్వామ్యయుతంగా జరగలే దన్నారు.ప్రపంచ నేరస్తునిగా గుర్తింపబడ్డ అదానీకి అమెరికా దేశం సెర్చ్ వారెంటు జారీ చేసి,దోషిగా నిలబెట్టే ప్రయత్నం జరుగుతున్న తరుణంలో మోదీ బాధ్యత వహించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.అదాని అరెస్టుతో ఎన్డీఏకు ముగింపు తప్పదని,భవిష్యత్ భావి భారత ప్రధాని అయిన రాహుల్‌గాంధీకి తనవంతు అండగా నిలిచేందుకు ,ప్రియాంక భారీ మెజార్టీతో గెలుపొందడం రాహుల్,కాంగ్రెస్‌పార్టీకి మరింత బలం చేకూర్చినట్లు అయ్యిందన్నారు. దేశ వ్యాప్తంగా జరిగిన రెండు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం శభపరిణామం అన్నారు.రాహుల్‌గాంధీ ఉత్తర భారతదేశానికి ,ప్రియాంకగాంధీ దక్షిణ భారత ప్రాంతానికి అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టితే,దేశంలో మెజార్టీ ఎంపి స్థానాలు గెలిపించడంతో పాటు, అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి బాటలు పడే అవకాశం ఉందని జీవన్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతకు ముందు సంబరాల్లో భాగంగా టపాకాయలు కాల్చి, మిఠాయిలు, పంచుకొని సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు తాటిపర్తి విజయలక్ష్మి, దేవేందర్‌రెడ్డి, నందన్న,బండ శంకర్, దుర్గయ్య,బీరం రాజేష్,అనిత, సరితరమేష్‌రావు, పద్మ సింగారావు,తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పద్మశాలీ కులోన్నతి సంఘంలో పద్మశాలీ యువత ఆధ్వర్యంలో మమత మల్లీ స్పెషాలిటీ ఆస్ప త్రిలో ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ నీలరావు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ చలికాలంలో ప్రజలు అ ప్రమత్తంగా ఉండి వ్యాధుల నుండి కాపాడుకోవాలని, డెంగ్యూ, చికెన్ గున్యా బారిన పడకుండా దోమలు నివసించే నీలి నిల్వలు ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చలికాలంలో దమ్ము, దగ్గు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమయ్యే ఉచిత వైద్య శిబిరం యువత ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. మమత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మిట్టపల్లి రాజేష్ మాట్లాడుతూ ఇప్పుడంతా వైరల్ జ్వరాల సీజన్ నడుస్తుందని, పది సంవత్సరాల లోపు పిల్లలు జ్వరాల బారిన పడకుండా ద్రవ పదార్థాలు, విటమిల్లు ఎక్కువ ఉండే ఆహారం తీసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 5వందల మంది ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొనగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, రక్త పరీక్షలు, పీఎఫ్‌టీ పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, యువత అధ్యక్షుడు జక్కుల ప్రవీణ్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, పెండెం గణేష్, పోపా అధ్యక్షులు అందె శివప్రసాద్, నాయకులు ముల్క ప్రసాద్, గడ్డం మధు, బండి సురేష్, చింతకింది ప్రేమ్, మహేందర్, విఘ్నేష్, శివకుమార్, మనీష్, రవికుమార్, కుమారస్వామి, సురేష్, గణేష్, రామచంద్రం, ప్రశాంత్, గణేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్ననాటి నుండే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాలనుంచుకొని వాటికై కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు.జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులకి జిల్లా స్థాయి క్రీడా పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు జగిత్యాలలోని వివేకానంద స్టేడియంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ రన్నింగ్ మొదలగు క్రీడలు నిర్వహిం చారు.సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా దేశభక్తి గీతాలు,ఫోక్‌సాంగ్స్ డాన్సులు,ఏకపాత్రాభినయాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేశారు.అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి సాయిబాబా,జిల్లా సంక్షేమ అధికారి నరేష్,హౌసింగ్ డిఈ రాజేశ్వర్,సహాయ సంక్షేమ అధికారి సునీత కార్యాలయ సూపరింటెండ్ జయరాజ్,జిల్లాలోని సమస్త బిసి వసతి గృహ సంక్షేమ అధికారులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారి శిక్షించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద గల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆలిండియా అంబేడ్కర్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అంబేడ్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు బలిజ రాజరెడ్డి, నర్సయ్య, శోభన్, మురళి, కృష్ణప్రసాద్ , సత్తయ్య, రాజేష్, వేణుగోపాల్, చిన్నయ్య, నారాయణ, సంతోష్, రాజేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 15వ వార్డు భీమునిదుబ్బలోని సాయి జీనియస్ హైస్కూల్‌లో ఆ వార్డు కౌన్సిలర్ ఆడెపు కమలమధు ఆధ్వర్యంలో మెడికవర్ ఆస్పత్రి కరీంనగర్ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కోరుట్లనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో మెడికవర్ ఆస్పత్రి వైద్యులు, జనరల్ సర్జన్ హర్షిత్ సుమారు 3వందల మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి 2వందల మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఈకో వంటి పరీక్షలు చేపట్టారు. జువ్వాడికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణ ప్రజల ఆరోగ్యరీత్యా ఇలాంటి వైద్య శిబిరాలు చేపట్టాలని, ఈ శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న యాదవ కుటుంబానికి ఆర్థిక సహాయం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి ఆపదలో ఉన్న సాటి యాదవ కుటుంబానికి యాదవులంతా రూ. 80వేల ఆర్థిక సహాయం అందజేశారు. పైడిమడుగు గ్రామానికి చెందిన వికలాంగుడు మ్యాకల ఆశన్న యాదవ్ ఆకస్మాత్తుగా మృతి చెందాడు. మృతునికి భార్యతో పాటూ కూతురు, ఇద్దరు కుమారులు, తల్లి రాజవ్వ ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందడంతో టీపీఎస్‌వీ జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గనవేని మల్లేష్‌యాదవ్‌కు తెలుపగా జిల్లాలో ఉన్న యాదవులకు తెలుపగా, మానవతా దృక్పథంతో విరాళాలు అందించి సాటి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడాలని కోరగా వారికి రూ. 85వేల 2016అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు తిప్పనవేని రవి, ముక్కెర శేఖర్, తోట్ల చిన్నయ్య, రెబ్బాస్ మల్లన్న, అంకం శంకర్, మాదం వినోద్, దేవయ్య, శ్రీనివాస్, మల్లేష్, రమేష్, రాకేష్, రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా లలితామాత హోమం

ధర్మపురి,ప్రభాతవార్త :

స్థానిక వైశ్య పట్టణ,మండల సంఘాల ఆధ్వర్యంలో ధర్మపురి క్షేత్రంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో ఆదివారం లలితా మాత హోమ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.హైదరాబాద్‌కు చెందిన మోతె రామ్ విశ్వనాథ గురు పీఠానికి చెందిన శిష్య బృందం నేతృత్వంలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం వేళలో సామూహిక లలితా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం లలితా హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ హోమం కార్యక్రమంలో 120 జంటలు పాల్గొనగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కొనసాగింది.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు మురికి శ్రీనివాస్, కూరగాయల సంతోష్,జక్కు రవీంధర్,అక్కనపల్లి రాజేంధర్,జక్కు దేవేంధర్,రంగ శంకర్,చౌడారపు



సతీష్,రంగ శ్రీనివాస్,గందె శ్రీనివాస్,కొండ రవి,గునిశెట్టి రవీంధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పేదలకు సేవచేయడం అభినందనీయమని గొల్లపెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ అన్నారు.ఐఎంఎ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో మధుమేహం, బిపి, కంటి,దంత,వైద్య పరీక్షలు నిర్వహించారు.అలాగే గుండె సంబంధిత పరీక్షలు ఈసిజి కూడా నిర్వహించారు.అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను అందించారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 277 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించినట్లు ఐఎంఎ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్లు గూడూరు హేమంత్,ఆకుతోట,శ్రీనివాసరెడ్డిలు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు మృదుల, ఈ.రాజశేఖర్,కె.సుధీర్, ఆర్.ప్రశాంత్, వైద్య సేవలు అందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ సర్పంచ్ సిద్దంకి నర్సయ్య,మాజీ ఎంపిటిసిలు గోస్కుల రాజన్న,భీమ సత్తన్న,మాజీ ఉపసర్పంచ్ బేర కిషోర్,నాయకులు సిద్దంకి మల్లారెడ్డి,అవారి చందు,యువజన సంఘ సభ్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీనివాసుల ఆత్మీయ సమావేశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఆచార్య శ్రీనివాస దైవజ్ఞ,కాళేశ్వరం ఆలోచనతో రూపుదిద్దుకున్న మనమంతా శ్రీనివాసులం అనే గ్రూప్‌లో ఉన్న జగిత్యాల జిల్లా శ్రీనివాసులు,వారి ఆశయ సాధనలో భాగంగా శ్రీనివాసులందరూ మొదటి కార్యక్రమంగా పట్టణంలో పుల్లూరి నారాయణదాసు ఆశ్రమంలో రాజేశుని శ్రీనివాస్,ఎఎస్పై పర్యవేక్షణలో గాజుల శ్రీనివాస్,పాక శ్రీనివాస్,పాత శ్రీనివాస్, రాజేశుని శ్రీనివాస్‌ల సహకారంతో జరుపుకున్న ఆత్మీయ సమ్మేళ నానికి 120 మంది జగిత్యాల టౌన్ ,జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల నుండి శ్రీనివాస మిత్రులు జగిత్యాల వచ్చి తమతమ పరిచయ కార్యక్రమం,తదుపరి కార్యచరణ,జనవరి-2025 మొదటివారంలో జరుగబోయే శ్రీనివాసుల మహాసభను విజయవంతం చేయాలని,తలసేమియా బాధితులకు రక్తదానం చేయాలని సంకల్పించారు.ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా వూట్కూరి శ్రీనివాస్‌రెడ్డి,టిఎస్ఎస్ఎస్ చైర్మన్,కమిటీ సభ్యులు దూస శ్రీనివాస్,విజ్జగిరి శ్రీనివాస్,నార్ల శ్రీనివాస్,ఇతర శ్రీనివాస మిత్రులు పాల్గొన్నారు.

## వాసవిమాత చిత్రపటాల పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురికి చెందిన 11వ వార్డు కౌన్సిలర్,ఆర్యవైశ్య మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు జక్కు పద్మ ఆదివారం వాసవి మాత చిత్రపటాలను స్థానిక వైశ్యులకు పంపిణీ చేశారు.ధర్మపురి మండల కేంద్రంలో బ్రాహ్మణ సంఘ భవనంలో స్థానిక వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం లలిత హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం అనంతరం సదరు వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ,తన భర్త జక్కు రవీంధర్‌తో కలిసి తమ సొంత ఖర్చుతో ముద్రించిన వాసవి మాత చిత్రపటాలను వైశ్యులకు పంపిణీ చేశారు

## మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ మాలల జాతీయ అధ్యక్షుడు పిలుపు మేరకు డిసెంబర్ 1వ తేదిన హలో మాల ఛలో హైదరాబాద్ మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చింతకుంట్ల గంగాధర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ మాలల సింహ గర్జన సభకు మాలలు అన్ని గ్రామాల నుండి భారీగా తరలివచ్చి ఐక్యత చాటాలని కోరారు.

## నిరుపేదలకు నిత్యవసర సామాగ్రి పంపిణీ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన సత్యసాయి అభయహస్తం నిర్వాహకులు ప్రతినెల వివిధ గ్రామాలకు చెందిన 52 మంది నిరుపేద కుటుంబాలకు కిరాణా సామాగ్రిని పంపిణీ చేస్తున్నారు.కార్తీక మాసం సందర్భంగా సదరు నిరుపేద కుటుంబాలకు కార్తీక వన భోజనాన్ని ఏర్పాటు చేశారు.వారితో కలిసి భోజనం చేసిన అనంతరం నవంబర్ మాసానికి సంబంధించి పంపిణీ చేయాల్సిన దుస్తులను కిరాణా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది.సదరు నిర్వాహకులు మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడంలోనే ఆనందం ఉంటుందని ప్రతి ఒక్కరూ తమకు తోచిన స్తోమతకు తగ్గట్టు నిరుపేదలకు సాయం అందించాలని వారు ఈ సందర్భంగా సూచించారు.

## జగిత్యాల జిల్లా కవులకు సన్మానం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సోషల్ మీడియా గ్రూప్ కవి సాయంత్రం 6వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకి చెందిన ఐకెపి ఎపియం వోదెల గంగాధర్ రచయిత్రులు లక్కరాజు శ్రీలక్ష్మి ములస్తం లావణ్యలకు శాలువా జ్ఞాపకాలను అందజేసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లాకి చెందిన గుండేటి రాజు మాడిశెట్టి శ్రీనివాస్ అయిత అనిత బండి విజయ్ అల్లే గంగసాగర్ పలువురు అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహాత్మ జ్యోతి పూలే జాయింట్ సెక్రెటరీ శ్యాంప్రసాద్ లాల్ కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు పొన్నం రవిచందర్‌గౌడ్ కవి సాయంత్రం గ్రూప్ అధ్యక్షుడు ముక్కెర సంపత్ ప్రముఖ రచయిత అన్నవరం దేవేంధర్,ప్రముఖ ఉద్యమ గాయని వొల్లాల వాణి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.




## హలో మాల.. ఛలో హైదరాబాద్ గోడ పత్రికఆవిష్కరణ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



రాజ్యాంగ విరుద్దంగా దళితుల ఐక్యతను విభజించే ఎబిసిడి వర్గీకరణను నిరసిస్తూ గొల్లపల్లి మండల మాల సంఘం ఆధ్వర్యంలో మాలల సింహ గర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు.ముఖ్య అతిథులుగా జెఎసి చైర్మన్ నకుమల్ల లక్ష్మినారాయణ,జిల్లా కన్వీనర్ చిత్తారి ప్రభాకర్,జిల్లా మీడియా ఇంచార్జ్ నర్ర రాజేంధర్‌లు హాజరయ్యారు.హలో మాల ఛలో హైదరాబాద్ మాలల సింహగర్జన గోడ పత్రికను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్దంగా దళితుల మధ్య వర్గీకరణ పేరుతో చిచ్చు రేపి రాజకీయంగా లబ్ది పొందేందుకు కొన్ని పార్టీలు చూస్తున్నాయని అలాంటి వారి ఆటలు సాగనివ్వమని ఎట్టి పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ జరిగే ప్రసక్తేలేదని అన్నారు.డిసెంబర్ ఒకటవ తేది ఆదివారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సభకు మండలంలోని మాలల అధిక సంఖ్యలో హాజరై మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూరమల్ల సతీష్,నల్ల శ్యామ్,మండల అధ్యక్షులు పొనుగంటి రాజారత్నం,మ్యాదరి రమేష్,బొల్లం రమేష్,బుచ్చన్న,గొర్రె జాకబ్,కొడిపెల్లి సురేష్,గుటుకుల కొండయ్య,తవుడు సంజీవ్,జనుప అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో అక్షర పాఠశాల విద్యార్థుల ప్రతిభ

బీర్‌పూర్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కొల్వాయికి చెందిన అక్షర పాఠశాల విద్యార్థులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్స్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో పతకాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి తెలిపారు.అండర్ 11 ఇయర్స్ క్రియేటివ్ ఫామ్ విభాగంలో రిషి సాయి బ్రాంజ్ మోడల్,అండర్ 13 ఇయర్స్ క్రియేటివ్ ఫామ్ విభాగంలో సాయి సనత్ బ్రౌంజ్ మెడల్ సాధించినట్లు తెలిపారు.విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్,కిక్ బాక్సింగ్ కోచ్ కస్తూరి ప్రవీణ్,పిఈటి మహేష్ అభినందించారు.

## శ్రీగణేష్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీవాసులు

### -సామూహిక కార్తీక వన భోజనాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస శ్రీపొలస్తీశ్వర స్వామి దేవాలయంలో జగిత్యాల హౌసింగ్ బోర్డులోని శ్రీగణేష్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు గోపూజ మహిళల దీపదానాలు నిర్వహించారు.అనంతరం కాలనీవాసులు ఆలయంలో సామూహిక కార్తీక వన భోజనాలు ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవికిషన్,అర్చకులు గోపాల్‌శర్మ,గోవర్ధన శర్మ,మహేష్,శర్మ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం

**పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో కార్తీక మాస వనభోజనం కార్యక్రమానికి ప్రజలు అశేషభక్తజనం తరలివచ్చారు. ఆదివారం రోజు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో కనక దుర్గ సేవా సమితి అష్ట లక్ష్మి దేవాలయం అవరణం లో ఏర్పాటు చేసిన అమ్మవారికి సమర్పించిన ఒడిబియ్యాన్ని కార్తీక మాసంలో గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయంలో వన భోజనంను ప్రకృతి ఒడిలో కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని కనక దుర్గ సేవా సమితి కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. అమ్మవారి ఆవరణలో దేవి పారాయణం నిర్వహించగా, నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి సమర్పించిన చీరలను స్టాల్స్ ఏర్పాటు చేసి చీరలను వేలం పాటలో నిర్వహించారు. ఈసం దర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదా యాలకు వేదిక కార్తీక మాసం సందర్భంగా ప్రతియేటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు సన్మానించి అమ్మవారి చిత్రపటం అందజేసి, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కనక దుర్గ సేవా సమితి ట్రస్ట్ సభ్యులు గుగిల్ల నాగ భూషణం, రాము , ప్రసాద్, చెట్ పల్లి సుధాకర్ ,మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

## అయ్యప్ప స్వాముల మాల ధారణ

**మల్లాపూర్, ప్రభాతవార్త:**



మండలంలోని కొత్త దామరాజు పల్లి గ్రామానికి చెందిన పలువురు స్వాములు ఆదివారం రోజున సొడాల వినోద్ గురుస్వామి ఆధ్వర్యంలో 20 మంది స్వాములు అయ్యప్ప మాల ధారణ స్వీకరించారు. మాలాధారణ స్వీకరించిన వారిలో గురు స్వాములు బట్టు రవి, నారాయణ, రామ్ రెడ్డి, సుధాకర్, గంగారెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ సంతోష్ లతోపాటు పలువురు స్వాములు మాలధారణ స్వీకరించారు.

## మార్కెట్ యార్డ్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఏర్పాట్లు పరిశీలించిన ప్రణవ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ నూతన పాలక కార్యవర్గానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ లతో ప్రణవ్ సమావేశం ఏర్పాటు చేసి సూచనలు, సలహాలు అందించారు. సోమవారం జరగబోయే ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర ముఖ్య నేతలు హాజరవుతున్న తరుణంలో ఏర్పాట్లను పరిశీలించి ఘనంగా స్వాగతం పలుకుతూ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఝాన్సీ రవీందర్, వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని,సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని,ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు జార్ఖండ్ రాజధాని రాంచీ నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఆయా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సర్వేడాటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని,ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు.సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్‌లాక్,ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి.కాబట్టి వారికి ఫోన్‌కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధీకరించుకోవాలని వారిని అందుబాటులో ఉండేలా కోరాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు.కొన్ని వసతి గృహాల్లో,రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని,ఈ పాఠశాలల్లో ఆహారం,పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,యావత్ క్యాబినేట్ ప్రత్యేక దృష్టి సాధించిందని,అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్,కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు.ఫుడ్ పాయిజన్,అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొ న్నారు.



## తుమ్మనపల్లి శ్రీనన్న పరామర్శ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ కార్పొరేటర్ సల్ల శారద రవీందర్ తల్లి సల్ల కళావతి వారంక్రితం చనిపోగా, మాజీ వైస్ ఎంపీపీ,సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఆదివారం పరామర్శించారు. అలాగే తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పొట్ట శ్రీనివాస్ యాదవ్ తమ్ముడు రమేష్ అనారోగ్యంతో మృతిచెందగా.. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, భరోసా కల్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్ , గ్రామశాఖ అధ్యక్షుడు తూముల శ్రీనివాస్ నాయి, ప్రధాన కార్యదర్శి సుధగోని శ్రీనివాస్ గౌడ్, బుర్ర కనకయ్య గౌడ్, జేజల సంపత్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్, రావుల కృష్ణ గౌడ్, గుంటి శ్రీనివాస్, గుంటి మధుకర్, బుర్ర వెంకటేష్ గౌడ్, గుంటి నవీన్ ఆయన వెంట ఉన్నారు.

## సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

**-ఎస్.బి.ఐ ఉద్యోగుల అవగాహన**

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**



సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్ది సైబర్ నేరగాళ్ళు సరికొత్త రీతిలో ప్రజలను మోసగిస్తున్నారని అవగాహనతోనే సైబర్ మోసాల నుంచి తప్పించుకోవచ్చని ఎస్. బి. హెచ్ క్యాష్ ఆఫీసర్ నలువాల గంగాధర్ అన్నారు. ఆదివారం జగిత్యాల మినీ స్టేడియంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయశాఖ ఆదేశాల మేరకు ప్రజలకు కరపత్రాలతో అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహనా పెంచడంతోనే సైబర్ నేరాల నిర్మూలన సాధ్యమవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కరపత్రాల్లో సైబర్ నేరగాళ్ళ నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగిందన్నారు. వీటిపై అవగాహన పెంచుకొంటే సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా మనల్ని మనం కాపాడుకోని, మన డబ్బులను మనం కాపాడుకోవచ్చిన్ని గంగాధర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు గంగాధర్, కృష్ణ, సంతోష్ తోపాటు వాకర్స్ ఉన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం

**మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :**



మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కూన గోవర్ధన్ ను మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియామకము సందర్భంగా శాలువ పూలగుచ్చాలతో సన్మానించిన పట్టణ కళానగర్ వాసులు మెట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు. అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి రైతుల అవసరాలను తక్షణమే తీర్చే విధంగా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గుర్రాల శ్రీధర్, చంద్ర మాణిక్యం, వెంకటేశ్వరరావు, ఎం శేఖర్, ప్రభాకర్ ,భూపాల్, నాగరాజు, వెంకటేశ్వరరావు, సాంబారి ప్రదీప్ మరియు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం

**వీణవంక, ప్రభాత వార్త:**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన ధూమ్ ధాం కళాకారుడు శనిగరపు బాబ్జీ అరుణ దంపతుల కుమార్తె వెన్నెల ఎంబిబిఎస్ వైద్య విద్య చదువుతుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నా కూతురికి ఆర్థిక సహాయం కావాలని యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి వేడుకోగా స్పందించి వెంటనే వైద్య విద్య కొనసాగించాలని 25వేల ను తన అనుచరులకు పంపించగా అనుచరులైన మాజీ ఉప సర్పంచ్ సమ్మిరెడ్డి, నారాయణ, శ్రీధర్, దాసారపు లోకేష్, వంశీ కృష్ణ, తాళ్లపల్లి కుమారస్వామితో పాటు సంతోష్ తదితరులు ఆమె తల్లిదండ్రులకు ఆదివారం అందజేశారు. నాకు అడగగానే స్పందించి ఆర్థిక సహాయం అందించిన ఉదయనందన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేదకు పెద్ద కష్టం

**-యాక్సిడెంట్లో తండ్రిని కోల్పోపోయిన కుటుంబం**

**-15 సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన కొడుకు**

**-ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం**

సిరిసిల్ల ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణం శాంతినగర్లో నివాసం ఉంటున్న పోచవేని సత్తయ్య కుమారుడు పోచవేని ప్రశాంత్ 5వ తరగతి 2006లో బస్సు దిగే అప్పుడు కాలు జారి కింద పడ్డాడు.ఇంట్లో తల్లిదండ్రులు తిడతారని భయంతో చెప్పలేదు. చేతికి చిన్న గాయం కాస్త ఇన్ఫెక్షన్ అయింది. 15 రోజుల తర్వాత హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించారు.తర్వాత ఆయుర్వేదం మందులు వాడారు.అది ఇంకా ఇన్ఫెక్షన్ శరీరానికి సోకడంతో కరీంనగలోని ప్రైవేట్ హాస్పిటల్ లో లక్షలు అప్పులు చేసి సర్జరీ చేశారు.దాంతో ప్రశాంత్ ఆరోగ్యం కుదుటపడింది.7,8,9 వరకు స్కూల్ కి వెళ్ళాడు.9వ తరగతి మధ్యలోనే మళ్లీ ఇన్ఫెక్షన్ సోకడంతో మధ్యలోనే చదువు ఆపేశాడు. అప్పుడు మళ్లీ మందులు వాడాడు. 2010లో మళ్ళీ వైద్యం వికటించి కొంచెం కొంచెం గా కాళ్లకు,చేతులకు స్పర్శ లేకుండా పోయింది.2010లో కరీంనగర్ లో డాక్టర్లు ఇన్ఫెక్షన్ స్పైనల్కు సోకింది అని చెప్పారు.ఎంత తొందరగా సర్జరీ చేస్తే అంత మంచిగా అవుతాడని తల్లిదండ్రులకు చెప్పారు.కానీ తల్లిదండ్రుల పరిస్థితి రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం డబ్బులు లేక వైద్యం ప్రైవేట్ లో చేయించలేకపోయారు.దాంతో అబ్బాయిని హైదరాబాద్ నిమ్స్ కు తీసుకువెళ్లారు. ఆరోగ్యశ్రీలో వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్నారు.అది కాస్త నెల రోజులు టైం పట్టేసరికి ఇన్ఫెక్షన్ బ్యాక్ స్పైనల్కు సోకింది. వైద్యం చేసిన నడవలేని పరిస్థితి ఏర్పడింది.బ్యాక్ స్పైనల్ లో రాడు వేసే పరిస్థితికి వెళ్ళాడు.పెరిగే అబ్బాయి కాబట్టి రాడు చిన్నదిగా అయ్యి ఇన్ఫెక్షన్ మళ్లీ సోకింది.దీంతో వైద్యం కోసం ఒక్కసారే ఆరోగ్యశ్రీ వచ్చింది.బాడీలో ఉన్న రాడ్డు తీయడానికి డబ్బులు పెట్టి స్పైనల్ లో ఉన్న రాడ్డును తీయించి వేశారు. ఎప్పటికీ అబ్బాయి నడవలేడు బెడ్డుకే పరిమితమని వైద్యులు చెప్పారు. అప్పటినుండి బెడ్డుకే పరిమితమైన ప్రశాంతుకు అన్నిటికీ తల్లి సపర్యాలు చేస్తుంది.ఇంతలోనే ఈ కుటుంబాన్ని విధి వెక్కిరించింది. పోచవేని ప్రశాంత్ తండ్రి పోచవేని సత్తయ్య గత సంవత్సరం తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్ రోజు రాత్రి సిరిసిల్ల మొదటి బైపాస్ రోడ్డులో నడుచుకుంటూ వచ్చేటప్పుడు గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించాడు.ఇప్పటికి ఆ కేసులో గుద్దిన వాహనాన్ని గుర్తించలేక పోయారు.ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న తండ్రి మరణించడంతో ఆ కుటుంబ పరిస్థితి ఇంకా ఆర్థికంగా దిగజారిపోయింది.అబ్బాయికి ప్రతిరోజు మందులు తల్లి కూలి పని చేస్తేనే మందులు.లేకుంటే కుటుంబం పస్తులే..! వీరి కుటుంబాన్ని దేవుడు చిన్నచూపు చూశాడు. మంచానికే పరిమితమైన ప్రశాంత్ పక్కకు తిరిగే సమయంలో కాలు విరిగిపోయింది.అప్పుడు ప్రైవేట్ హాస్పిటల్ లోనే అప్పులు చేసి వైద్యం చేయించారు.కాలులో కూడా డాక్టర్లు రాడ్ వేశారు. శాంతినగర్లో కిరాయి ఇంట్లో ఉంటూ కుటుంబాన్ని పోషిస్తున్నది తల్లి చేట్టంతా కొడుకును చూస్తూ 15 సంవత్సరాల నుంచి మంచానికి పరిమితం అవడంతో కుమిలిపోతుంది.కొడుకు వైద్యం కోసం ఉన్న ఇల్లు కూడా అమ్మి వేశారు.లక్షల రూపాయలు అప్పులు చేసిన కొడుకు మంచిగా అవతలేడని ఆవేదన చెందుతున్నారు.వీరికి కూతురు ఉంది.బీటెక్ చదివి ఇంటిలో ఉంటుంది.వీరి సోదరి రజిత కు ప్రభుత్వం ఔట్సోర్సింగ్ లో ఉద్యోగం కల్పిస్తే వారి అన్నయ్యకు వారి తల్లికి ఇంత ఆర్థికంగా అండగా ఉంటుంది. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వంగా గుర్తింపు పొందింది.ప్రజా పాలన చేస్తున్న ఈ గవర్నమెంట్ లో ఉన్న వారు వీరి ఆవేదనను అర్థం చేసుకొని జిల్లా అధికారులు,రాజకీయ నాయకులు ఈ నిరుపేద కుటుంబానికి అండగా ఉంటుందని పోచవేని ప్రశాంత్ తల్లి,వీరి అమ్మాయి ప్రభుత్వం వైపు నుండి ఏదైనా సహాయం అందుతుందని ఆశగా ఎదురుచూస్తున్నారు.




## రాష్ట్ర మహాసభ అధ్యక్షునికి ఘనంగా సన్మానం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణను ఘనంగా సన్మానించారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని ఆర్య వైశ్య సంఘంలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మి నారాయణను జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కటకం సత్తయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లాడి శ్రీనివాస్, నాయకులు చేపూరి బుచ్చయ్య, రంగా రాజేందర్, మద్ది రామచన్ద్రా, ఎల్లంకి శ్రీనివాస్, రాజురి వాసుదేవరాయలు, చేపూరి సంపత్, గుండా సురేష్, ఆనంతుల రవి, గుండా నాగేశం, కటకం శ్రీనివాస్, పుల్లూరి అరుణకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేపూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

# ఓర్వలేకనే ప్రభుత్వంపై బండి సంజయ్ ఆరోపణలు

**మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలు, చేస్తున్న అభివృద్ధిని ఓర్వ లేక ప్రభుత్వంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ విమర్శించారు. ఆదివారము గంభీరావుపేట మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలే కరుల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వంపై విమర్శలు మానుకొని కేంద్ర సహాయ మంత్రిగా కేంద్రం నుంచి నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకొచ్చావు చెప్పాలని డిమాండ్ చేశారు. మండలంలో శనివారము పూర్తయిన వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం పురస్కరించుకొని బండి సంజయ్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. గంభీరావుపేట మల్లారెడ్డి పేట గ్రామాల మధ్య నిర్మించిన బ్రిడ్జి నిర్మాణం, లింగన్నపేట నుండి కోరుట్ల పేట వరకు వేసిన డబల్ రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతం ఉందా లేదా మంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వము ఏర్పడి 11 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతూ ప్రజల ఆశీర్వాదాలతో ముందుకెళ్తున్న తరుణంలో జీర్ణించుకోలేని బండి సంజయ్ హామీల పై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇకముందు చౌకబారు మాటలు మానుకోవాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడబోయిన, ప్రభాకర్, గంగి స్వామి మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, ప్రసాద్ రావు, రాజశేఖర్, గౌరీ శంకర్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, నుస్రత్, బంగ్లా రాజు గౌడ్, లచ్చయ్య, వేషాల వెంకటి, జంగం రాజులు, చంద్రం యాదవ్, లక్ష్మణ్, శ్రీనివాస్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న కౌన్సిలర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణం 36 వార్డులోని లబ్ధిదారులకు ఆదివారం సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన కౌన్సిలర్ కల్లూరి రాజు అందజేశారు. ప్రగతి నగర్ కు చెందినఅన్నల్దాస్ లక్ష్మిపతి 25500 చెక్కును స్థానిక కౌన్సిలర్ కల్లూరి రాజు గారు లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కల్లూరి రాజు గారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని, పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,ఎర్రం శంకర్ గురు స్వామి, ఎర్రం(బస్సు) మల్లయ్య స్వామి,అయిలి ప్రవీణ్ స్వామి,నెల్లుట్ల కనకయ్య స్వామి, నంగునూరి శ్రీను స్వామి,మనోహర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరదవెల్లి, వెలమల వన మహోత్సవ వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో ఆదివారం వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎక్కడెక్కడో ఉన్న అందరూ రోడ్ నెం 10 లోకి చేరుకోని వన మహోత్సవంలో ఉసిరిచెట్టు కింద శాస్త్ర ప్రకారం పూజ చేసుకోని విష్ణు సహస్ర నామాలు పఠించి విందు వినోదాలలో పాల్గొని సాంస్కృతి కార్యక్రమాలలో ఉర్రూతలూగించి ముఖ్యంగా మహిళల నాట్యాలతో దద్దరిల్లింది. ఆనందోత్సవాల మధ్య గడిపారు. ఈ వేడుక ఆహ్వాన కార్యక్రమంలో వన మహోత్సవ వేడుక ప్రాధాన్యతను సలహాదారులు వివరించారు. పేచర సంపత్ రావు అధ్యక్షత వహించి స్వాగత, ఉపన్యాయం చేయగా ప్రధాన కార్యదర్శి డా. పీచర వేణుగోపాల్ రావు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యక్షులు పేచర నరేందర్ రావు, బొమ్మెన రాంగోపాల్ రావు కోశాధికారి సంఘ లెక్కలను వివరించారు. జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రావు నందన సమర్పణ చేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. రవీందర్ రావుతో పాటు వెల్మ మహిళలు, పెద్దలు, పిల్లలు, 300 మందితో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్బిఐ మేనేజర్ వీరాంజనేయులు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




పట్టణ ప్రజలందరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్బిఐ మేనేజర్ వీరాంజనేయులు తెలిపారు ఆదివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డిజిటల్ కార్డు అవేర్నెస్ ప్రోగ్రాం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు పేరిట లింకులు వచ్చిన మెసేజ్లు వచ్చిన ఓపెన్ చేయవద్దని ప్రజలకు సూచించారు. లింకు ఓపెన్ చేసినట్లయితే మీ ఖాతాలను హ్యాకింగ్ చేయడం జరుగు తుందని అన్నారు.డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, రాజు,మస్తాన్ అస్మత్,కృష్ణ యాదవ్,తిరుపతి తదితరులు ఉన్నారు.

## సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట, ప్రభాత వార్త:

డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జన పోస్టర్ ను ఆదివారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆవిష్కరించారు. మాలల సింహగర్జన సభకు మాల కుల బాంధవులందరూ తప్పక తమ విధిగా హాజరై సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడెపు సారంగపాణి, మాదాసు మొగిళి, పోతుల జాన్, జానపద దేవయ్య, శీలం రాజు, న్యాత రాజు, మాదాసు రాహుల్, కోడిగుడి మొగిళి, సారభద్రం, మొగిళి, శీలం సారభద్రం, భోగం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## పదవ వార్డులో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో తొమ్మిది లక్షల నిధుల వ్యయంతో రాజబోస్ ఇంటి నుండి వద్దే కనకయ్య ఇంటి వరకు జయభారతి స్కూల్ నుండి పొనగంటి విజయ లక్ష్మి ఇంటి వరకు చేపట్టే సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్‌రావు, పదవ వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయ లక్ష్మితో కలిసి భూమి పూజ చేశారు. ఈ వారు మాట్లాడుతూ..... పదవ వార్డులో సిసి రోడ్ల నిర్మాణ పనులు ఇప్పటికే దాదాపు పూర్తి చేసినట్లు మిగిలిన రోడ్లకు 9 లక్షల రూపాయల నిధుల వ్యయంతో భూమి పూజ చేసినట్లు వారు తెలిపారు. వార్డు అభివృద్ధికి సహకరించిన వార్డు ప్రజలకు, మున్సిపల్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వార్డుల్లో చెత్తాచెదారం లేకుండా చర్యలు చేపడుతున్నామని, ప్రజలు సహకరించాలని వారు కోరారు. మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని విజయ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కనక దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం

### పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో కార్తీక మాస వనభోజన కార్యక్రమానికి ప్రజలు ఆశేషభక్తజనం తరలివచ్చారు.ఆదివారం రోజు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో కనక దుర్గా సేవా సమితి అష్టలక్ష్మి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారికి సమర్పించిన ఒడిబియ్యాన్ని కార్తీక మాసంలో గుట్ట రాజేశ్వర



స్వామి దేవాలయంలో వన భోజనంను ప్రకృతి ఒడిలో కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని కనక దుర్గా సేవా సమితి కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.అమ్మవారి ఆవరణలో దేవి పారాయణం నిర్వహించంగా నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి సమర్పించిన చీరలను స్టాల్స్ ఏర్పాటు చేసి చీరలను వేలం పాటలో నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు వేదుక కార్తీకమాసం సందర్భంగా ప్రతియేట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ట్రస్ట్ సభ్యులు సన్మానించి అమ్మవారి చిత్రపటం అందజేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కనకదుర్గా సేవా సమితి ట్రస్ట్ సభ్యులు గుగ్గిల్ల నాగభూషణం,రాము,ప్రసాద్,చెట్‌పల్లి సుధాకర్, మహిళలు ,భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### -- వొడితల ప్రణవ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలోని కన్నూరు గ్రామంలో మండల బ్రాహ్మణ కార్తీక సమారాధన సందర్భంగా కమలాపూర్ మండలం బ్రాహ్మణ సంఘం నాయకులు బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. దేవాలయానికి వచ్చిన వొడితల ప్రణవ్ కు బ్రాహ్మణ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రణవ్ అనంతరం వేద మంత్రోచ్ఛరణాల మధ్య ఆశీర్వాదం తీసు కున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బ్రాహ్మణ సంఘ ంలోని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఉన్నత చదువులు చదువు తున్న విద్యార్థులకు ప్రభుత్వ పరంగా ఆర్థికంగా రుణాలు మంజూరు చేయా లని ప్రణవ్ బాబుని కోరారు. బ్రాహ్మణ కులంలో ఎంతో మంది పేదలు ఉన్నారని, వారి అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రణవ్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు విష్ణుదాస్ గోపాల్ రావు, కమలాపూర్ మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు విష్ణుదాస్ మహిదర్ రావు, బ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తిరువెంగళం, బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు పెండెం శ్రీనివాస్ రావు, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమైక్య రాష్ట్ర పిఆర్ఓ విష్ణుదాస్ వంశీధర్ రావు, బ్రాహ్మణ సంఘం కన్వీనర్ గుల్లపల్లి జయప్రదరావు, బ్రాహ్మణ సంఘం నాయకులు విష్ణుదాస్ గిరిధర్ రావు, బ్రాహ్మణ సంఘం మండల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## దళిత బంధు పథకాన్ని ఆపింది ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డినే

### -- దళిత నాయకుడు మైస మహేందర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఎన్నికల ముందు రైతుబంధు పథకాన్ని ఆపింది హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నే అని దళిత నాయకుడు మైస మహేందర్ అన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఎమ్మెల్యే తన రాజకీయ పబ్బం గడిపేందుకు అమాయకులైన దళితులతో రాజకీయ చదరంగం ఆడుతున్నాడని, గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న సమయంలో దళిత బంధును లబ్ధిదారులకు రాకుండా చేసింది మీరు కాదా



అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ కూడా దళిత బంధు ఇవ్వనని చెప్పడం లేదని అన్నారు. దళిత సోదరులారా బిఆర్ఎస్ మాటలునమ్మి మోసపోకండని, కాంగ్రెస్ ప్రభుత్వమే కాంగ్రెస్ పార్టీలోఉన్న దళిత నాయకులు అందరం కలిసి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబుని, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని కలిసి వినతి పత్రాలు ఇచ్చి దళిత బంధు రావడానికి మా వంతు సహకారం అందిస్తామని విజ్ఞప్తి చేశారు.

## రసాయన శాస్త్రంలో డాక్టరేట్ పొందిన దాసరి రఘు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల మండలం రూరల్ మోతె గ్రామానికి చెందిన దాసరి రఘుకి రసాయన శాస్త్రంలో సింథసిస్ డిజైన్ కారెక్టరైజేషన్ అండ్ బయోలాజికల్ ఎవాల్యుషన్ ఆఫ్ సమ్ నావెల్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ అనే అంశంపై రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు విన్నమత పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినందుకు గాను శాతవాహన విశ్వ విద్యాలయ ఇంచార్జీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రంగ ప్రసాద్ డాక్టరేట్ ప్రకటించారు.

# పట్టభద్రులకు బాసటగా నిలుస్తా..

### మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి.. నరేందర్ రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

పట్టభద్రులకు, నిరుద్యోగులైన విద్యావంతులకు సేవ చేయడం కోసమే వచ్చానని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి, అంటూ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి ఆదివారం కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల పరిధిలో సుడిగాలిలా పర్యటించారు. విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి పట్టభద్రులకు విజ్ఞప్తి చేసారు. గడిచిన నాలుగు రోజులలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక మండలాలతో పాటు కరీంనగర్ జిల్లాలోని పలు మండలాలు, పెద్దపల్లి జిల్లాలో సుడిగాలిలా పర్యటిస్తున్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికలలో తనకు ప్రతి పట్టభద్రుడు మద్దతు తెలుపాలని, ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో కరీంనగర్ బిడ్డగా తనవంతుగా గొంతు వినిపిస్తానని, ముందుండి పోరాటం చేస్తానని, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన వారికి భరోసా కల్పిస్తున్నారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిచిన నాయకులు పట్టించుకోలేదని, దాని వల్ల నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణలోని నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధి, నైపుణ్య




అభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తానని నరేందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రతి పట్టభద్రుడు తన సంపూర్ణ మద్దతు ఇచ్చి, భారీ మెజార్టీతో గెలిపిస్తే, ఎమ్మెల్సీ పదవికి వన్నె తెస్తానని ఆయన అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యలను నిర్మూలించి, పట్టభద్రుల సమస్యలకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పిజి కళాశాలల ఫీజు రియంబర్స్‌మెంట్, విద్యార్థుల స్కాలర్‌షిప్ బకాయిలు ఇంత వరకు విడుదల కాక, ఇక్కట్లకు గురవుతున్నారని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కళాశాలల యాజమాన్యాలకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి, ఉద్యోగ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. 317 జివోతో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కోంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని నరేందర్ తెలిపారు. ఆ జీవో సమస్యను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ పద్ధతి అమలుకు కృషి చేస్తానని, నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి, ఉద్యోగులు పడే ఇబ్బందులను మరోసారి పునరావృతం కాకుండా, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని నరేందర్ రెడ్డి అన్నారు. పోటీ పరీక్షలకు సమయత్తం అవుతున్న నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని ఆయన తెలిపారు. రేపు జరగబోయే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇప్పటికే వేలాది మంది పట్టభద్రులను ముఖాముఖిగా కలిసానని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్, రియంబర్స్‌మెంట్ లేక ఇబ్బందులకు గురవుతున్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని నరేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ ఏడాది ప్రజాపాలనపై సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

బీఆర్ఎస్ పార్టీ ధృతరాష్ట్ర, అవినీతి, అక్రమ పాలన అంతమొందించి, కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రజా పాలనతో తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయన్న సంతోషాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం నగరంలోని 51వ డివిజన్ లోని మార్కెట్ రోడ్ శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ధన్నా సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా సంబరాలకు ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి వస్తుందా, కులగణన సక్రమంగా జరుగుతుందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ పాపాలు తెలంగాణ ప్రజలకు శాపాలుగా మారాయని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజాపాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు. నగరవ్యాప్తంగా కలియతిరిగి ప్రజలను కలుస్తూ.. వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీసి రాబోయే 15 రోజులపాటు సంబరాలను నిర్వహిస్తామన్నారు. తాము వెళ్లిన చోటల్లా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు సంబరాలు పాల్గొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు బేషూగ్గా అందుతున్నాయని, ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ నాయక్,రాజా గౌడ్, పోరండ్ల రమేష్,తమ్మిడి ఏజ్రా, మాసూమ్ ఖాన్,బషీర్, సత్యనారాయణ రెడ్డి, కిరణ్ రెడ్డి ,ఖలీల్,భారీ, కీర్తి కుమార్,రజిత రెడ్డి, ముల్కలా కవిత, ఊరడి లత,జ్యోతి రెడ్డి,షబానా లు పాల్గొన్నారు..






## బిజెపి సభ్యత్వ నమోదులో కరీంనగర్ టాప్ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్,ప్రభాత వార్త:**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఆదివారం కరీంనగర్ జిల్లా ఎంపి కార్యాలయంలో జిల్లా పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు బండి సంజయ్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా బండి సంజయ్ క్రియాశీల సభ్యత్వాన్ని తీసుకున్నారు. బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు వివరాలను అడిగి బండి సంజయ్ తెలుసుకున్నారు..సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం విధించిన లక్ష్యాన్ని మించి సభ్యులను నమోదు చేసిందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 37 లక్షల 67 వేల సభ్యత్వాన్ని నమోదు చేయించాలని లక్ష్యం విధించగా, నేటి వరకు దాదాపు 30 లక్షల సభ్యత్వం నమోదు చేశారు. అనుకున్న లక్ష్యంలో 75 శాతానికి చేరుకోవడం జరిగిందన్నారు.. జిల్లాల వారీగా చూస్తే కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిందన్నారు..ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 2 లక్షలకుపైగా సభ్యత్వాన్ని నమోదు చేయడం విశేషమన్నారు.. సభ్యత్వ నమోదులో భూపాలపల్లి, ములుగు జిల్లాలు అట్టడుగున ఉన్నాయన్నారు..ఆయా జిల్లాల్లో 20 వేలలోపే సభ్యత్వం నమోదైందన్నారు. అసెంబ్లీ వారీగా చూస్తే కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి 61 వేల మంది సభ్యులను చేర్పించాలని లక్ష్యం విధించగా, 70 వేలకుపైగా సభ్యులను నమోదు చేయించడం విశేషమన్నారు పార్లమెంట్ నియోజకవర్గం వారీగా పరిశీలిస్తే...ఇచ్చిన టార్గెట్ ను అధిగమించిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో కరీంనగర్ అగ్రభాగాన నిలిచిందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 3 లక్షలకుపైగా సభ్యత్వాన్ని నమోదు చేశారని తెలిపారు.. కరీంనగర్, హుస్నాబాద్, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో విధించిన లక్ష్యాన్ని మించి సభ్యత్వాన్ని నమోదు చేయడం జరిగిందన్నారు.. కార్యకర్తలకు హ్యాట్సాఫ్ చెబుతున్నా,వాళ్ల క్రుషి ఫలితంగానే సభ్యత్వ నమోదులో నెంబర్ వన్ గా నిలిచామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని కార్యకర్తలందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.



## పారమితలో నేషనల్ రేసింగ్ డే వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాలలో 76 వ నేషనల్ రేసింగ్ డే వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ జ్యోతి ప్రజ్వలన చేసి ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ క్యాడెట్లు చేసిన పిరమిడ్లు, కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నేషనల్ రేసింగ్ డే కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పట్టణంలోని కేర్ నియో హెల్పింగ్ హండ్స్ పౌండేషన్ అనాథ పిల్లల ఆశ్రమానికి వారం రోజులకు సరిపడే నిత్య అవసర సరుకుల, పుస్తకాలు అందజేసి ఎన్.సి. సి. కాడేట్లు వారి ఔదార్యాన్ని చాటి చెప్పారు. ఈ సంధర్భంగా ప్రధానో పాధ్యాయుడు మాట్లాడుతూ దేశ సేవలో నేషనల్ క్యాడెట్లు చేస్తున్న కృషి హర్షణీయమన్నారు.అదేవిధంగా పాఠశాల స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులు ఎన్.సి. సి పట్ల అవగాహన పెంచుకుని ఎన్.సి.సి లో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఎన్.సి.సి. క్యాడెట్లకు పాఠశాలల చైర్మన్ డా: ఇ. ప్రసాదరావు నేషనల్ క్యాడెడ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, ప్రాచీ, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్,హనుమంతరావు, టి. యస్వి. రమణ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్, ఎన్ సిసి కేర్ టేకింగ్ ఆఫీసర్ బి.ప్రశాంత్, ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## వర్ష జ్యువెలరీ షాప్ ను ప్రారంభించిన బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ,ఆదివారం



కరీంనగర్ లోని క్లాక్ టవర్ వద్ద వర్ణ జ్యువెలరీ షాప్ ను ప్రారంభించారు. మాజీమంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకుముందు బండి సంజయ్ కరీంనగర్ డీ మార్ట్ సమీపంలో న్యూ రామేశ్వర్ హోటల్ ను ప్రారంభించారు. అక్కడి నుండి నైవేద్యం హోటల్ కు వెళ్లి కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేశారు.

## ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షునిగా కనకం కర్ణాకర్

**శంకరపట్నం ప్రభాతవా ర్త**

మండలంలోని ముత్తారం గ్రామంలో ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా కనకం కర్ణాకర్ ను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం శంకరపట్నం మండల అధ్యక్షుడు ఎల్కపెల్లి సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు నన్ను ఎన్నుకున్నందుకు వారి కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ ఆదేశాల మేరకు కమిటీని నియమించినట్లు సుధీర్ తెలిపారు. ఉపాధ్యక్షులు కనకం ఆదిత్య, షేక్ ఫారూఖ్, ప్రధాన కార్యదర్శి కనకం విజయ్, కోశాధికారి కనకం ప్రదీప్, సహాయ కార్యదర్శి కనకం మహేష్ నిలవేణి ఆదిత్య, కార్యవర్గ సభ్యులు మనీష్ అజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి కనకం మహేష్, కార్యవర్గ సభ్యులు ఎల్కపల్లి కళ్యాణ్ , గ్రామ యువత పాల్గొన్నారు.

## భవన నిర్మాణ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ ఎన్నిక

**శంకరపట్నం ప్రభాతవార్త ;**

మండలంలోని ముత్తారం గ్రామంలో రవణ నిర్మాణ కార్మిక సంగం అధ్యక్షుడిగా నూనె రమేష్ ను ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య సమక్షంలో ఈ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడారు భవన నిర్మాణ కార్మిక సంఘం నూతనంగా ఏర్పడ్డ అధ్యక్ష కార్యదర్శులకు కార్యవర్గానికి మరియు సభ్యులకు అభినందనలు తెలుపుతూ కార్మికులు అందరూ కలిసికట్టుగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘంలో సమస్యలు పరిష్కరించడానికి అందరు కార్మికులు కట్టుబడి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా నూనె రమేష్ కార్యదర్శిగా రేగుల కుమార్ కోశాధికారిగా పల్లె రమేష్ మరియు కార్యవర్గ సభ్యులు సభ్యులు ఆళ్ల ధనంజయ పొన్నాల లక్ష్మణ్ మంద చంద్రమోళి బండారి భాస్కర్ కొలిపాక రాయలింగు నూనె ఐలయ్య నూనె సదయ్య లేగల రాజయ్య చంద్రయ్య బండి చంద్రయ్య కొలిపాక శంకర్ సుద్దాల చంద్రయ్య నూనె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# అబద్ధాలకోరు సిఎం రేవంత్ ఆయనకు డబుల్ పి.హెచ్.డి ఇవ్వాలి

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
దేశంలో, రాష్ట్రంలో విశ్లేషణాత్మకమైన విజ్ఞానంలో యూనివర్సిటీలు డాక్టరేట్లు, పి. హెచ్.డిలు ప్రదానం చేస్తుంటారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పట్టపగలు 101 దేవుళ్ల మీద ఒట్లు పెడుతూ, ఉన్నది లేనట్లుగా.. లేనిది ఉన్నట్లుగా అబద్ధాల గ్లోబల్ ప్రచారంలో, ఆయనకు సాటి.. ఆయనకు మరొకరు పోటి లేరని, ఆయనకు డబుల్ పి. హెచ్.డి. ఇవ్వచ్చని రాష్ట్ర బిఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ పార్టీ పాలనపై నిప్పులు చెరిగారు. ఆదివారం కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలోని హుజూరాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఇంటికి చేరుకుని, పార్టీ శ్రేణులతో ముచ్చటించి, ఒకటి, రెండు ప్రైవేట్ ఫంక్షన్‌లలో పాల్గొని, వీణవంక, జమ్మికుంట మీదుగా, హుజూరాబాద్ బయలుదేరగా, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు అడుగడుగున నుదుట కుంకుమ తిలకాలు దిద్దుతూ, హరీష్‌రావుకు పూలదండలు, శాలువాలు కప్పుతూ ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎర్రోల శ్రీనివాస్‌లు పాల్గొనగా, హుజూరాబాద్ సెం ట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్‌రావు, కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలపై ఆపరేషన్ చేసారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీల హామీలు ఇచ్చి, అక్కడ అబాసుపాలై, తెలంగాణలో ఆరు గ్యారెంటీలు హామీలు ఇచ్చి, ఇక్కడ రాష్ట్ర ప్రజలను మోసం చేసి, నిన్న జరిగిన మహారాష్ట్ర ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మరికొంత మంది మంత్రులు తెలంగాణ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేసిన ప్రతిచోట కాంగ్రెస్ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోయిందని హరీష్‌రావు తీవ్రంగా దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు తెలంగాణలో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అని చెప్పిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, ఇప్పుడు మహారాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి వచ్చారని గుర్తించిన ఆ రాష్ట్ర ప్రజలు రేవంత్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పారని హరీష్‌రావు ఎద్దేవ చేసారు. తెలంగాణలో ఇక్కడి రైతులకు ఇంత వరకు రైతురుణమాఫీ లేదు.. మహిళలకు 2500 పెన్షన్ లేదు, రైతు భరోసా లేదు.. తులం బంగారం లేదు. అంటూ హరీష్‌రావు దుయ్యబట్టారు. ఇప్పుడు ఓటమి తర్వాతనైన కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ది తెచ్చుకోవాలని 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేసారు.

### రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూని అయింది..

రాష్ట్రంలో ఎక్కడ చూసిన శాంతి భద్రతలు చేజారిపోయాయని, మహబూబ్‌నగర్ జిల్లా లగచెర్ల గ్రామంలో రైతుల పంటలు పండే భూములను తప్పుడు నివేదికలతో వేలాది ఎకరాల భూములు, ఫార్మ కంపెనీలకు కట్టబెట్టడానికి 19 జులై, 2024న ప్రభుత్వం గెజిట్ జారీ చేసిందని, అక్కడి రైతులు, రాష్ట్ర ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడంతో, ఆ భూములు ఫార్మ కంపెనీలకు కాదని, అది ఇండస్ట్రియల్ కారిడర్ అని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట మార్చడంతో సిగ్గు చేటని, హరీష్‌రావు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్కడి ప్రజలను అక్రమ అరెస్టు చేసి, బలవంతంగా భూములు లాక్కుంటూ, ప్రజలను లకాప్‌లో పెడుతుంటే అక్కడకు వెళ్లిన బిఆర్ఎస్ నేతలను కానీ, మహిళ సంఘాలను కానీ, ఎవరిని గ్రామాలలోకి అడుగుపెట్టకుండా పోలీసుల ప్రహారాలో లగచెర్ల గ్రామాన్ని కాపాలా కాస్తున్నారన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి ఆనాడు ఇచ్చిన గెజిట్‌ను వాపసు తీసుకుని, రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని హరీష్‌రావు డిమాండ్ చేసారు.

### దళితబంధును ఆపింది.. రేవంత్

తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు కేసిఆర్ దళితుల అభ్యున్నతి కోసం వారు ఆర్థికంగా బాగుపడాలని, హుజూరాబాద్ నియోజకవర్గాన్ని దళితబంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని, 18500 కుటుంబాలకు కేసిఆర్ దళితబంధు ఇచ్చారని, ఇప్పుడు రెండోవ విడుతలో 4500మందికి మొదటి విడుత డబ్బులు ఇచ్చి, రెండోవ విడుత దళితబంధు సొమ్ము వారి అకౌంట్‌లలో ఫ్రీజింగ్ చేయడం, దానితో పాటు కలెక్టర్‌లకు ఆదేశాలు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పెద్ద తప్పులన్నారు. దళితబంధు



డబ్బులు అడిగిన పాపానికి దళితులు, మహిళలు, యువతి, యువకులు, వృద్దులు అని చూడకుండా హుజూరాబాద్‌లో లాఠీచార్జ్ చేయడం ఎమ్మెల్యేపై అరాచకంగా వ్యవహరించడం, అక్రమ కేసులు బనాయించడం, ఇది ఎంత వరకు ధర్మమని హరీష్‌రావు సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రిగా ఉన్న బట్టి విక్రమార్క దళితులపై ఇన్న దాడులు జరుగుతున్న నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం నీ చిత్తశుద్ది బయట పడిందన్నారు.

### కాళేశ్వరంపై.. గ్లోబల్ అబద్దపు ప్రచారం చేసిన సిఎం..

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరంపై భవిష్యత్తు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని, నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎక్కడో ఒక చోట రెండు పిల్లర్లు కృంగిపోతే, ప్రపంచమే మునిగిపోయినట్లు కాళేశ్వరం ప్రాజెక్టే నీటిలో మునిగిపోయినట్లుగా గ్లోబల్ అబద్దపు ప్రచారం చేసిన సిఎ రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రివర్గ సభ్యులు ఇప్పుడు కొండపోచమ్మ, మల్లన్న సాగర్ నుండి 20 టిఎంసిల మంచినీటిని హైద్రాబాద్ నగరానికి తీసుకువస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారు. ఆ 20 టిఎంసిల నీరు రావాల్సింది కాళేశ్వరం ప్రాజెక్టు నుండే కదా..?ఆ కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోయిందని ప్రచారం చేసారు కదా… ఇప్పుడు ప్రజలు మీ మాటలు నమ్ముతారా అని హరీష్‌రావు ప్రశ్నించారు. మిషనల్ భగీరథ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా, నల్లాల ద్వారా తాగునీరు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. లక్షలాది క్వింటాళ్ల వరి ధాన్యం పెద్ద మొత్తంలో పంట పండిందని, ఆ పంట ఎలా పండింది..? దిగువన ఉన్న ప్రాజెక్టులకు నీళ్లు ఎక్కడి నుండి వచ్చాయో…? కాంగ్రెస్ నేతలు ఆత్మవలోకనం చేసుకోవాలని సూచించారు. ఇందులో ఏది నిజం..? కాంగ్రెస్ నేతలు, మీరు చెపుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడం నిజమా..? అందులో అందుతున్న ప్రతిఫలం నిజమా..? గత ప్రభుత్వాల ఘనతను మెచ్చుకోని మెడలో వేసుకోకపోయిన పర్వాలేదు. తప్పుడు ప్రచారాలు చేయకండి. తెలంగాణలో సగం మంచినీరు ఇచ్చేది కాళేశ్వరం ప్రాజెక్టు, మీ అబద్దాలు ప్రజలు నమ్మరు.

### ఇచ్చిన హామీలు నేరవేర్చండి..

ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీ పథకాలలో రాష్ట్ర ప్రజానికానికి ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేసారు. రైతు బంధు, రైతు రుణమాఫీ, 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ రైతులకు అందించాలని, తక్షణమే రెండు లక్షల రుణమాఫీ రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగాలని, వరంగల్‌లో ఇచ్చిన రైతు డిక్లరేషన్ అమలు చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేసారు. సంవత్సరకాలంలో రాష్ట్ర ప్రజానికానికి మీరు ఏం ఒరగపెట్టారని, ఏం మేలు చేసారని, మహబూబ్‌నగర్‌లో రైతు వారోత్సవాలు జరపతలపెట్టడం సిగ్గుచేటన్నారు. వరిధాన్యానికి, పత్తికి మద్దతు ధరలు పెట్టండి, రైతులను ఆదుకోండి, ప్రభుత్వ చేతకానితనం వల్ల పంటల పెట్టుబడి కోసం చేసిన అప్పుల కోసం వరి 1600, 1700 లకే తెగ నమ్ముకుంటున్నారని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి అబద్దాలు చెప్పడం మానేసి, మోసం చేయడం మానేసి, ఆంధ్రప్రదేశ్ చంద్రబాబునాయుడు ప్రజలకు ఇస్తానన్న పెన్షన్, పాత బకాయిలు కలుపుకుని, తక్షణమే చెల్లించాలని హరీష్‌రావు డిమాండ్ చేసారు. హుజూరాబాద్‌లో దళితులపై పెట్టిన అక్రమ కేసులు విరమించుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో ఒంటేరు ప్రతాపరెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, టంగుటూరి రాజ్‌కుమార్, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, పోరేటి రామస్వామి, కొలిపాక శ్రీనివాస్, ముద్రగడ్డ నవీన్, సాయికృష్ణలతో పాటు పలు మండలాల బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



# ఉచిత వైద్య మెగా శిబిరానికి అనుహ్య స్పందన

## వైద్య శిబిరాలు పేదలకు ఉపయోగపడాలి.. ఒడితల ప్రణవ్..


జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయితీలో ఆదివారం రెనా హాస్పిటల్ బిగ్ టివి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ప్రజా వైద్య శిబిరానికి అనుహ్య స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రారంభించి, బిపి, షుగర్ లాంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కార్పోరేట్ వైద్య సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందే విధంగా విరివిరిగా శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రజలను ముందస్తుగా జాగ్రతం చేయాలని ఒడితల ప్రణవ్ సూచించారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఉచిత వైద్యం మరింత ప్రజలకు చేరువ చేయాలని ముందుకు సాగుతున్నదని ఆయన అన్నారు. చెల్పూర్ గ్రామంలో ఇంత పెద్ద మొత్తంలో తరలివచ్చిన పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. సమాజంలో మంచిని, మానవీయ కోణంలో చూడడం ముఖ్యమని, లాభార్జన లేకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం గొప్ప సంకల్పం అన్నారు. రాష్ట్ర పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు దేశిని కోటి మాట్లాడుతూ కార్పోరేట్ వైద్యసంస్థలు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రజల్లో విశ్వాసం పొందాలని, వారికి మరింత చేరువ కావాలని వారు కోరారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిదిలోని కొత్తపల్లిలో బిగ్‌టివి రెనా హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోటి వారికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి అట్రాసిటీ కార్పోరేషన్ చైర్మన్ తిప్పారపు సంపత్, గ్రామ మాజీ సర్పంచులు నేరేళ్ల మహేందర్ గౌడ్, పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పొనగంటి మల్లయ్య, సమ్మెట సంపత్, లంకెదాసరి లావణ్య, పుష్పలత, పుల్ల రాధ, అరవింద్, తరుణ్, వెంకటేష్‌లతో పాటు రెనా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హీనా, డాక్టర్ ముజీబ్, జిఎం పవన్‌ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణ, గజ్జెల స్వామి, ఫార్మసీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన మాజీ సర్పంచులను ఒడితల ప్రణవ్ అభినందించారు.

# గజమాలతో ప్రణవ్‌కు ఘనసన్మానం

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో ఇటీవల ఆ కమిటీలో నూతన డైరెక్టర్‌గా నియామకమైన ఇల్లందకుంట మండలం, లక్ష్మాజిపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం సింగాపూర్ గ్రామంలో ఒడితల ప్రణవ్‌ను కలుసుకుని, గజమాలతో ఘనంగా సత్కరించి, శాలువా కప్పారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ మార్కెట్ పాలకవర్గం చైర్మన్‌తో పాటు ప్రతి డైరెక్టర్ రైతులకు మార్కెట్‌లో పనిచేసే దాడ్వాయి, హమాలీ, బట్టిపోత, చాటపోత కూలీలకు అందుబాటులో ఉండాలని, ఎప్పుడైన మార్కెట్‌లో తలత్తె సమస్యలను సామరస్యంగా రైతుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రణవ్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమంగా భావించి ముందుకు అడుగులు వేస్తుందని, మార్కెట్‌లో అక్కడికి వచ్చిన రైతులకు వారు తెచ్చిన వ్యవసాయ ఉత్పత్తులకు, ప్రభుత్వ కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) అందించేలా పాలకవర్గం దగ్గరుండి, చూసుకోవాలని ప్రణవ్ సూచనలు చేసారు. సన్మాన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగే రామారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎడ్ల కిషన్‌రెడ్డి, గొడిశాల రమేష్,



అమరేందర్‌రెడ్డి, యండి లాల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

**ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి ప్రభాతవార్త:



ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు మండలంలోని రంగాపూర్, దేవునిపల్లి గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రాల్లో రైతులకు రశీదులు ఇస్తున్నామని తెలిపారు. రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు , సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ 5 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు అన్నారు రైతులెవరు అధైర్యపడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందని హామీ ఇచ్చారు. రానున్న యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, , మాజీ సర్పంచులు, గంట రమేష్, కలబోయిన మహేందర్,,కౌన్సిలర్లు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొక్కల సంతోష్, అశోక్, నరేందర్, సరయూ, సతీష్,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి లో త్రాగునీటి కొరత లేకుండా తీరుస్తా

**- పట్టణాన్ని సుందరీకరంగా తీర్చిదిద్దుతా**

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి ప్రభాతవార్త:

పెద్దపల్లిలో త్రాగునీటి కొరత లేకుండా తీరుస్తానని పట్టణాన్ని సుందరీకారంగా తీర్చిదిద్దు తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. 2.11 కోట్ల రూపాయ లతో పెద్దపల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు ఆదివారం ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు . పట్టణంలోని చందపల్లి 15,16,17,18 వ వార్డులల్లో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో 2 కోట్ల 11 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మా ణాలు చేపట్టే సీసీ రోడ్లు , డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు నేతేట్ల కొమురయ్య, రాజం మహంత, కోలిపాక సంధ్య చిరంజీవి, కోలిపాక శ్రీనివాస్, నాంసాని శ్రీనివాస్, తోట శంకర్, ఫణీంద్ర



భూపతి, నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ , సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కక్షిదారులకు ఇ సేవా కేంద్రం ద్వారా డిజిటల్ సేవలు

**-జడ్జి దుర్గం గణేష్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



కక్షిదారులకు డిజిటల్ రూపంలో సేవలు అందించేందుకు ఇ సేవా కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. సుల్తానాబాద్ కోర్టులో ఏర్పాటుచేసిన ఇ సేవా కేంద్రాన్ని ఆదివారం జడ్జి గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే తెలంగాణలో నేడు వర్చువల్ విధానం ద్వారా 65 కోర్టులో ఇ సేవా కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. కేసు స్థితిగతులు, తదుపరి విచారణ తేదీ, సంబంధిత విచారణలు స్వీకరించడం, సర్టిఫైడ్ కాపీల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం, ట్రాఫిక్ చలాన్లు జరిమానాలు ఆన్లైన్లో చెల్లించడం, ఇములఖాత్ అపాయింట్మెంట్ ద్వారా జైల్లో ఉన్న బంధువులను కలవడానికి సహాయపడడం లాంటి పలు సేవలను ఇ సేవా కేంద్రం ద్వారా కక్షిదారులకు డిజిటల్ రూపంలో సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపి దూడం ఆంజనేయులు, ఎస్ఐ శ్రవణ్ కుమార్, న్యాయవాదులు శ్రీరాములు, ఆంజనేయులు, సరోత్తం రెడ్డి, రవీందర్, భూమయ్య, శ్యాంసుందర్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటిన వివేకానంద యూత్

ప్రభాతవార్త ఎలిగేడు

ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో ఆదివారం ఏకు పెడు మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా వివేకనంద వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రహదారుల వెంట మొక్కల్ని నాటారు మొక్కల వల్ల వచ్చే ఆక్సిజన్ మనిషి జీవనానికి ఎంతో ఉపయోగపడుతుందని యువత చెడు అలవాట్లకు లోను కాకుండా సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని వివేకనంద వెల్ఫేర్ సొసైటీ సభ్యుడు సందనవెని ఒమేష్ ఉన్నారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ సాయిరాం ఆదిత్య సాగర్ రాహుల్ తరుణ్ రిషిలు పాల్గొన్నారు



# మాలల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

పాలకుర్తి ప్రభాతవార్త



హైదరాబాదులో డిసెంబర్ 1న 30 లక్షల మందితో జరిగే మాలల సింహగర్జన పోస్టర్ను పాలకుర్తి మండలం మాల సంఘం నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహా సంఘం నాయకులు వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పు కోర్టు తీర్పు కాదని రాజకీయ తీర్పుని ఆక్షేపించారు. అలాగే మందకృష్ణ మాదిగ మాలలపై చేస్తున్న ఆరోపణలను రాజ్ కుమార్ ఖండించారు. డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే సభకు మండలం నుండి మాల కుటుంబాలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు కుమార్ నూకల దయాకర్ కోల ప్రసాద్ తెగుట్ల కృష్ణ సంఖ్యాల రాజ్ కుమార్ నంది శ్యాం తదితరులు పాల్గొన్నారు

# 26న జరుగనున్న నిరసనను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్రంలోని మోడీ సర్కారు అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చ, ట్రేడ్ యూనియన్ ఇచ్చిన దేశ వ్యాప్త ఆందోళన నిరసనలో భాగంగా ఈ నెల 26న జిల్లాలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ పిలుపునిచ్చారు. గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ముక్తకంఠంతో ఖండించాలని, మోడీ అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఐ.కృష్ణ, ఎం.కొమురయ్య, ఈ.రామకృష్ణ, ఎడ్ల రవి కుమార్, శ్రీనివాస్, సాంబయ్య, మల్లేశం తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం లోని సుబ్బితం గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండియన్ ఆయిల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన సిద్ధార్థ ఫిల్లింగ్ స్టేషన్ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదివారం ప్రారంభించారు. పెట్రోల్ బంక్ యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంకు యజమాని నార్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వాలు

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మహిళా మోర్చా జిల్లా సభ్యత ఇంచార్జ్ సోమారపు లావణ్య ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి తిరిగి బిజెపి ప్రాథమిక సభ్యత్వం చేయించారు. సందర్భంగా లావణ్య మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా యువకులు, మహిళలు బిజెపి సభ్యత్వాలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్ , పెద్దపల్లి సభ్యత ప్రముఖ పోల్సాని సంపత్ రావు, రామన్న పెద్దపెల్లి ఇంచార్జ ఒల్లే తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆశీర్వదించండి

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



శాసనమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలోని స్థానిక నందన గార్డెన్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని గ్రాడ్యుయేట్ అభ్యర్థులతో మాట్లాడారు. ఉద్యోగ, నిరుద్యోగ సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. అంతకుముందు కలెక్టరేట్ రంగంపల్లి నుండి నందన గార్డెన్ వరకు గ్రాడ్యుయేట్స్ ఓటర్లతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రాడ్యుయేట్లు ,ఉద్యోగులు, నిరుద్యోగులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు తాటిపల్లి బాలికల ఎంపిక

మల్యాల/ప్రభాతవార్త



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పోటీలలో మల్యాల మండలంలోని తాటిపల్లి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్స్ జట్టులో పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు మనుస్మిత, మనీషా, 9వ తరగతి విద్యార్థి సంజన, ఎనిమిదో తరగతి విద్యార్థులు జాస్మిక సంజన లు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, రాస్తా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు

## సీతారాముల ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం


చొప్పదండి ప్రభాతవార్త



రమడుగు మండల మండల పరిధిలోని వెంకట్రావుపల్లే గ్రామంలోని సీతారాముల స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా చొప్పదండి పట్టణంలోని సాయి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ ము నిర్వహించారు అనంతరం హనుమాన్ చాలీసా పారాయ్నణ నిర్వహించిన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేసి సాయి సేవ సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో దండె లావణ్య, దూస లామణ్య, ఆరధ, బ్రాహ్మణనెల్లి లత,కొంజర్ల లీలారాణి పాల్గొన్నారు

## మల్యాల ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షునిగా సుధాకర్

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల మండలం పి.ఎం.పి ఆర్.ఎం.పి అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరిగాయి, ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మండల అధ్యక్షులుగా పెంట సుధాకర్ ప్రధాన కార్యదర్శిగా నక్క మధుకర్ కోశాధికారిగా ఇజ్జగిరి గంగాధర్ గౌరవ అధ్యక్షులుగా కొండ జనార్ధన్ లు ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా శాఖ నాయకులు మండల శాఖ సభ్యులు సన్మానించారు

## కేయూలో భారత రాజ్యాంగ దినోత్సవం

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 24 ప్రభాతవార్త :*

కేయూ లో ఈనెల 26(మంగళవారం)వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని సెనెట్ హాల్‌లో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి మరొక అతిథి విశ్రాంత లా అధ్యాపకులు ఆచార్య విజయచందర్ పాల్గొనున్నారు. ఈకార్యక్రమంలో కేయూ మొదటి గేటునుంచి అంబేద్కర్ స్టాచ్యు వరకు, అంబేద్కర్ స్టాచ్యు నుంచి పరిపాలన భవనం వరకు పాదయాత్ర నిర్వహిస్తారని, అనంతరం వక్తలు మాట్లాడుతారని తెలిపారు.

## అలరించిన హనుమాన్ భజన మండలి పాటలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని హనుమాన్ భజన మండలి భక్తులు పాడిన పాటలు పలువురుని అలరించాయి ఈ మేరకు రామడుగు మండల పరిధిలోని వెంకట్రావు పల్లె గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నిర్వాహకుల ఆహ్వానం మేరకు భజన మండలి సభ్యులు వెళ్లి పలు భక్తి పాటలను పాడగా భక్తులందరూ భక్తులపత్తులలో మునిగి తేలారు ఈ సందర్భంగా ప్రజల మండలి సభ్యులు చీకట్ల లచ్చయ్య బత్తుల రవి డోలక్ రాజు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు దండి రమాదేవి పెంచికల రమ గుర్రం జయప్రద విజయ తదితరులను హంపి పీఠాధిపతి ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు అనంతరం వీరికి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వచనాన్ని అందజేశారు

## మాలల సింహగర్జన కరపత్రాలు ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త



హైదరాబాదు లో నిర్వహించే మాలల సింహగర్జనను మాల సోదరులు విజయవంతం చేయాలని కోరుతూ మాలల సింహగర్జన కరపత్రాన్ని మాల మహానాడు సంఘం నాయకులు ఆవిష్కరించారు ఏ మేరకు రామడుగు గంగాధర చొప్పదండి మండల కేంద్రాలలో ఈ కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం టిపిసిసి ఎస్సీ సెల్ సీనియర్ వైస్ చైర్మన్ వెన్న రాజ మల్లయ్య మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఇచ్చిన తీర్పును నిరసిస్తూ డిసెంబర్ 1న పెరేడ్ గ్రౌండ్లో 10 లక్షల మందితో మాలల సింహ గర్జన చేపట్టామన్నారు. మాలల యొక్క ఆత్మ గౌరవం కోసం తెలంగాణ రాష్ట్రంలో మాలలు లేరని తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టడం కోసం మాలల శక్తి ప్రదర్శన చేయబోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ ప్రభుత్వ పథకాలు ఎవరు లబ్ధి పొందారో శ్వేత పత్రం విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలన్నారు. 2014 నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 15 నుండి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు జూన్2 2014 నుండి ఇప్పటివరకు వివిధ శాఖల పని చేస్తున్న ఉద్యోగుల వివరాలు కులాల వారిగా బహిర్గతం చేయాలన్నారు. 2014 నుండి నేటి వరకు గురుకుల, ఓవర్సీస్ విద్య రంగాల్లో లబ్ధి పొందిన మాల మాదిగల ఉపకులాల వారీగా లెక్కలతో ప్రభుత్వం చేతపత్రం విడుదల చేయాలన్నారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదో కేంద్ర ప్రభుత్వం మరియు బిజెపి పార్టీ సమాధానం చెప్పాలని అన్నారు. మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకాలని రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై మాలలంతా ఏకం కావాలని అన్నారు. డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనను ఉద్యోగులు, విద్యార్థులు, కర్షకులు, కార్మికులు, మహిళలు, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు,లక్షలాదిగా తరలివచ్చి మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాల మహానాడు నాయకులు మేడి అంజయ్య, కాడే శంకర్, తాళ్ల వెంకటేష్, గంట శ్రీనివాస్, తాళ్ళ సురేష్, తాళ్ళ శ్రీనివాస్,తాళ్ళ స్వామి, ముగ్గురం రమేష్, ఇరుకుల్ల యాదగిరి, నర్సయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## సైనిక్ స్కూల్లో ఎన్ సి సి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని రుక్మాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల రుక్మాపూర్ లో ఆదివారం ఎన్ సి సి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సైనిక్ స్కూల్ డైరెక్టర్ కె సి రావు ప్రిన్సిపల్ శ్రీ కాళహస్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎన్ సి సి ద్వారా దేశభక్తి క్రమశిక్షణ అలవడుతుందని, స్వచ్ఛందంగా సేవ చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. కేర్ టేకర్ చిరంజీవి కేడేట్స్ కి అవగాహన సదస్సు నిర్వహించారు .స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ రాజు సుధాకర్ రెడ్డి లైబ్రేరియన్, నాగమణి, శ్రీధర్, సతీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని కాట్నంపల్లి గ్రామంలో మృతి చెందిన ఒక కుటుంబానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు పలువురు చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు గ్రామానికి చెందిన కట్టే కోలా లక్ష్మణ్ మృతిచెందగా కాట్నపల్లి గ్రామమాజీ ఎంపీటీసీ కట్టే కోలతార లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు అలాగే గూడ్స్ ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో 5వేల నగదునుఅందించి మరో రైస్ బ్యాగును అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## బాధితుని కుటుంబానికి బాల్యస్నేహితుల భరోసా

*రఘునాథపల్లి, నవంబరు 24 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలం ఎల్లారెడ్డి గూడెంకు చెందిన గంపల పర్శరాములు ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబానికి అతనితోకలిసి చదివిన చిన్ననాటి నాటి బాల్యస్నేహితులు ఆర్థికసాయం అందించి భరోసాగా నిలిచారు. కుటుంబానికి పెద్దదిక్కు అయిన పర్శరాములు ఇటీవల మృతిచెందగా భార్య, కుమారుడు, కుమార్తె ఉండగా వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు చిన్ననాటి స్నేహితులు ముందుకు వచ్చారు. పర్శరాములుతోపాటు 1999-2000సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు అందరు కలిసి ఆ కుటుంబానికి ఆర్థికసాయంగా రూ.40వేలు అందచేశారు. కార్యక్రమంలో మడికంటి మధు, రేగుల స్వామిరెడ్డి, ఇమ్మడిశెట్టి రఘు, డాక్టర్ లక్ష్మణ్, కదారి శ్రీనివాస్, ప్రవీణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలే కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి కృషి చేస్తాయి

### - ప్రియాంక గాంధీ గెలుపుతో రాజన్న ఆలయంలో సంబరాలు

వేములవాడ, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రం తోపాటు వేములవాడలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి కృషి చేస్తాయని కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ అన్నారు. పయనాడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ భారీ మెజారిటీతో గెలవడం పట్ల వేములవాడ రాజన్న ఆలయంలో స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని ఆదివారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రాజన్న ఆశీస్సులతో ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో విజయం సాధించారని, ఈ నమ్మకంతోనే ఈ రోజు స్వామివారికి మొక్కులు తీర్చుకున్నామని, త్వరలోనే రాజన్న క్షేత్రాన్ని ప్రియాంక గాంధీ సందర్శిస్తారని ఆశాభావంతో ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్



సెల్ కన్వీనర్ వివేక్, ఇమ్మడి శెట్టి విశాల్, నాగరాజు, రాజు, కిరణ్ తదితరులున్నారు.

# సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ విప్‌కు వినతి

వేములవాడ, ప్రభాతవార్త.

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు పిఆర్‌టియు తెలంగాణ మైనారిటీ గురుకుల అధ్యక్షులు మాలోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వ విప్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి, అనంతరం సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల 317 జీవోపై త్వరితగతిన నిర్ణయం తీసుకొని ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు న్యాయం చేయాలని, పాఠశాలల సమయం వేళలతో అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, పాఠశాల సమయం ఉదయం 9 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు పాత టైం టేబుల్ ప్రకారం కొనాగించాలని కోరారు. దీనిపై సానుకూలంగా



స్పందించిన ప్రభుత్వ విప్ ప్రభుత్వానికి లేఖ రాస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. వినతి అందజేసిన వారిలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ పోతు సతీష్, కోశాధికారి వట్టిమల్ల పూర్ణ చందర్ తదితరులున్నారు.

# రాజన్న ఆలయంలో కిక్కిరిసిన భక్తజనం

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తజనంతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. కార్తీక మాసం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలు భక్తజన సందోహంగా మారాయి. ధర్మగుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి, సాంవ్వామివారిని క్యూలైన్ల ద్వారా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. దాదాపు 50వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త.



వివిధ కారణాలతో మరణించిన వేములవాడ పట్టణానికి చెందిన కీసరి దేవమ్మ, పుప్పాల గంగాధర్, గిన్నెల రవి కుమార్, బాశెట్టి వేణుగోపాల్‌ల కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు ముందుగా పూలమాలలు వేసి నివాళి అర్పించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, మహేష్, రవి, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులున్నారు.

# విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

కొనరావుపేట ప్రభాత వార్త:



కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన అలువాల శ్రీనివాస్ అంజవ్వ కుమారుడు పదవ తరగతి విద్యార్థి "వెంకటేష్"(17) ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,నా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని అన్నారు ఆయన వెంట సర్పంచ్ ఉప్పుల దేవ లక్ష్మీ శంకర్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కచ్చకాయల మహేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ విజయ్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, ప్రదీప్,సాసర్ల రాకేష్,నాగరాజు,రవి, రజక సంఘం అధ్యక్షుడు శంకరయ్య,రమేష్ మహేష్ తదితరులు... పాల్గొన్నారు

# ప్రియాంక గాంధీ గెలుపు పట్ల సంబరాలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వయనాడ్ ఉప ఎన్నికలలో భారీ మెజార్టీతో ప్రియాంక గాంధీ గెలవడంతో వేములవాడ రాజన్న సన్నిధిలో ప్రచార కమిటి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా పేరున్న రాజన్న ఆశీస్సులతో ప్రియాంక గాంధీ రికార్డు మెజార్టీతో విజయం సాధించిందని, అందుకే స్వామివారికి మొక్కులు తీర్చుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాజన్న ఆలయం వెనుకబడి పోయిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఆలయం సకల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తుందని అన్నారు. గత పాలకుడు రమేష్ బాబు నిర్లక్ష్యంతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ వివేక్, ఇమ్మడిశెట్టి విశాల్, నాగరాజు, రాజు, కిరణ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






# చందుర్తి మండలంలో ప్రజాపాలన కళా ప్రదర్శన

చందుర్తి నవంబర్ 24 ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలనపై ఆదివారం కళా ప్రదర్శన చేపట్టారు, ఈనెల 19వ తేదీ నుండి వచ్చే నెల ఏడవ తేది వరకు 19 రోజులు కళా ప్రదర్శన చేపట్టనున్నారు, చందుర్తి మండల కేంద్రంతో పాటు , లింగం పేట, మల్యాల గ్రామాల్లో కళా ప్రదర్శన చేపట్టారు,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు, గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగిందని,రైతులకు ఎకకాలంలో 2లక్షల ఋణ మాఫీ స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణించాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణించాలని స్పోర్ట్స్ యూని వర్సిటీని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగిందని ప్రభుత్వం ఏర్పడిన మొదటి సవత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా కళాకారులు కళా ప్రదర్శన చేపట్టారు, కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ళ పర్శరాములు,పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తదితరులు కళా ప్రదర్శన ఇచ్చారు.

# చందుర్తి ఏఎస్ఐ సిరిసిల్ల కు అటాచ్డ్

చందుర్తి నవంబర్ 24 ప్రభాతవార్త :

చందుర్తి ఏఎస్ఐ బాపు సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయానికి అటాచ్డ్ అయ్యారు, మండలంలో నర్సింగాపూర్ గ్రామంలో ఓ వివాదంలో దరఖాస్తు ఇచ్చిన స్వీకరించడం లేదని కేసుకు సంబంధించి ఏఎస్ఐ బాపు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు అంజయ్య తన కుటుంబ సభ్యులతో శనివారం వేములవాడ డిఎస్పి కార్యాలయంలో ఆత్మహత్యయత్నానికి యత్నించగా ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ తీవ్రంగా పరిగణించి చందుర్తి ఏఎస్ఐ బాపును జిల్లా పోలీస్ కార్యాలయానికి అటాచ్డ్ చేశారు. గత రెండు మాసాల క్రితం విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నాడని ఎస్సై శ్రీకాంత్ ను కూడా సిరిసిల్ల కు అటాచ్డ్ చేశారు, ఇప్పటివరకు చందుర్తికి ఎస్ఐ లేకపోవడంతో ఏ ఎస్ఐ బాపు ఇన్చార్జిగా వ్యవహారిస్తున్నారు, చందుర్తి పోలీస్ స్టేషన్ కు ఎస్సై, ఏఎస్ఐ లేకపోవడంతో హెడ్ కానిస్టేబుల్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు.

# గోశాలకు పశుగ్రాసం అందజేత

కోనరావు పేట ప్రభాతవార్త :

కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన ఈర్ల పర్శరాములు వేములవాడ రాజన్న ఆలయ గోశాలకు రెండు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన పర్శరాములు రెండు ట్రాక్టర్లలో గడ్డిని తీసుకెళ్లి గోశాల అధికారులకు అందించి రసీదు తీసుకున్నారు. గోశాలలో పశువులకు ఆహారాన్ని అందించేందుకు తన చేనులో పశుగ్రాసాన్ని అందించామని తెలిపారు.



# చిన్నకాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు మంజూరు పట్ల రైతుల్లో అనందం

### - కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకుని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి 45వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రభుత్వం రూ. 571.57కోట్లు మంజూరు చేయించటం పట్ల నియోజకవర్గం రైతుల్లో ఆనందం వెల్లి విరుస్తుందని పెద్దపల్లి జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించటం పట్ల ఆదివారం సురేందర్‌రెడ్డి రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు ద్వార మహాదేవపూర్, మహాదేవపూర్, మహా ముత్తారం, కాటారం, పలిమెల, మల్హార్ మండలాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని రైతులకు కూడా సాగునీరు అందుతుంద నా న్నరు. అదేవిధంగా తాగునీటి సమస్య కూడ తీరిపో తుందన్నారు. మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి మండలాల రైతులకు సాగునీటి సమస్య లేకుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలను ఆధునీకరించటంతో పాటు రిజర్వాయర్లను మరమత్తులు చేయించి మంత్రి శ్రీధర్‌బాబు రైతులకు అండగా ఉంటున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ను తమ నాయకుడు నిలబెట్టుకుంటున్నాడని ఆయన అన్నారు. ప్రతి పక్ష పార్టీకి చెందిన వారు అభి వృద్ధిని చూసి తట్టుకోలేక తమనాయ కునిపైన తప్పుడు ఆరోప ణలు చేస్తున్నారని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలు కాంగ్రెస్ కార్యక ర్తలపైన నాయకు లపైన పోలీసులతో తప్పుడు కేసులు పెట్టి వేదించిన సంగతి వారు మరిచి పోయారని నేడు పోలీసులు పారదర్శకంగా వారి విదులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.571.57 కోట్లు మంజూరు చేయించినందుకు మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలకు నియోజకవర్గం రైతుల పక్షాన ఆయన కృతజ్ఞ తలు తెలిపారు.

# ఎరుకల ఉద్యోగుల సంఘం రూ. 10 వేలు ఆర్థిక సహాయం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఈదుల గట్టపెల్లి గ్రామంలో అంగడి రాజ్ కుమార్ అనే బాలుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటల్లో సజీవ దహనమై నెలరోజు క్రితం మృతి చెందాడు. ఆదివారం ఆదివాసి ఎరుకల తెగ (కుర్రు) ఉద్యోగుల సంఘం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఎరుకల ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో రూ. 10 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అండగా మేమున్నామంటూ మృతుడి కుటుం బానికి ఎరుకల సంఘం ఉద్యోగులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మొగిలి లచ్చయ్య, ప్రధాన కార్యదర్శి వోలగుత్తుల పోశయ్య, రేవెల్లి రాజయ్య, మానుపాటి రాజయ్య, కుతాడి జ్యోతి, బిజిలి శ్రీనివాస్, మానుపాటి బుచ్చయ్య, కాంగ్రెస్ మండల నాయకులు రేవెల్లి రాజలింగం, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలకు జట్ల ఎంపిక

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీలకు రాజన్న సిరిసిల్ల నుండి జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు వేముల వాడ ఉమ్మడి మండల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పిట్టల వెంకటేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా 27వ తేది బుధవారం ఉదయం 9 గంటలకు సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జట్ల ఎంపిక జరగనున్నట్లు తెలిపారు. అందు కోసం స్త్రీలు 75 కిలోల లోపు ఉండాలని, పురుషులు బరువు 85 కిలోల లోపు ఉండాలని అన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకురావాలని అన్నారు. ఎంపికైన వారు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి రాజన్న సిరిసిల్ల జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. పోటీలలో జట్ల పేర్లు నమోదు చేసుకునే వారు 9440337004, 6309400105 సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు రాములు, చొప్పరి మల్లేశం, మల్లారెడ్డి, కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంథనిలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

### - పలు అబివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలో పలు అభివృద్ది పనులకు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు నేడు శంకుస్థాపనలు చేయనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు మంథని మండలం ఖానాపూర్ నుండి ఎల్.మడుగు వరకు డబల్‌రోడ్డు నిర్మాణం రూ. 7కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపనన చేయనున్నారు. అదేవిధంగా మధ్యాహ ్నం 1గంటకు నాగారం గ్రామంలో రూ..2లక్షలతో నిర్మించే హెల్త్ సబ్‌సెంటర్ భవనానికి శంకుస్తాపన చేయనున్నారు . అనంతరం పట్టణంలోని శివకిరణ్ గార్డెన్ ్సలో ప్రజాపాలన విజయోత్స వ కార్యక్రమంలో పాల్గొనటంతో పాటు మండలంలోని అంగన్ వాడీ పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన నూతన దుస్తులు, పాఠశాలలకు ఫరి ్నచర్ పంపిణీ చేయనున్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలు పరామర్శించిన కటారి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని గుల్లకోట గ్రామానికి చెందిన కాంగ్రెష్ పార్టీ గ్రామ అధ్యక్షులు బిసగోని సత్యంగౌడ్,ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి,మాజీ ఎంపిపి,మాజీ సింగిల్ విండో చైర్మన్,మాజీ గ్రంథాలయ చైర్మన్,జిల్లా సీనియర్ నాయకుడు కటారి చంద్రశేఖర్‌రావు పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎఎంసి డైరెక్టర్ ద్యావ మైపాల్‌రెడ్డి,గొల్లపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రమేష్‌రెడ్డి,నవీన్,నాగరాజుగౌడ్‌లు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల మహాసభను విజయవంతం చేయండి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో ఏఐటియూసి ఆధ్వర్యంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఛలో కాజీ పేట భవన నిర్మాణ కార్మికుల మహాసభ కర పత్రంను విడుదల చేశారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు నవంబర్ 27, 28 తేదిలలో రెండు రోజుల పాటు కాజీపేటలో మహాసభ జరుపుతారు. ఈ మహాసభకు భవన నిర్మాణ కార్మికులందరూ హాజరు కావాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ కోరారు.

మంథని వార్త



# సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎంపిక

రామగిరి ప్రభాతవార్త:



సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన పూదరి సత్యానారాయణ గౌడ్ ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియం ఫతేమైదాన్ క్లబ్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షునిగా కానుగంటి సురేష్ కుమార్, ప్రధానకార్యదర్శిగా రిక్కల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా మినం వికెష్ కుమార్ లు ఎంపిక కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఉపాధ్యక్షునిగా పూదరి సత్యనారాయణ గౌడ్ తో పాటు సంయుక్త కార్యదర్శిగా గన్ను విజయభాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యునిగా కరుణాకర్ రెడ్డిలు ఎంపికయ్యారు. నూతన కార్యావర్గాన్ని సీఈఓ ప్రేమ్ రాజ్ శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.

# మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి

రామగిరి ప్రభాతవార్త :



మాలల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 1న హైద రాబాద్ పెరేడ్ గ్రౌండ్సలో నిర్వహిం చనున్న మాలల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం మాలల సింహా గర్జన బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన ఎస్సీ వర్గీకరణను వెంటనే నిలిపివేయాలని, తెలంగాణ రాష్టం ఏర్పాటు నుంచి అనగా 2014 జూన్ 2 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి పథకాల వారిగా లబ్ధిపొందిన (59) షెడ్యూల్ కులాల వారిగా వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయాలని, అలాగే వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను కులాల వారిగా బహిర్గతం చేయాలని, రాష్టంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 15 నుంచి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ ఫలాలు, దళిత బంధు లబ్ధిదారుల జాబితాను కులాల వారిగా విడుదల చేయాలని, గురుకుల, ఓవర్సీస్ విద్యా రంగాల్లో లబ్ధిపొందిన మాల, మాదిగ ఉప కులాల వారిగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియను ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదో బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేస్తూ ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో ఆర్డినేటర్ కొవ్వారి వేణు, జంజర్ల జ్ఞాని, నాయకులు దార మధు, దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, గుర్రం లక్ష్మిమల్లు, అంబటి కనకయ్య, మట్ట నర్సయ్య, మట్ట రాజయ్య, భూపెల్లి మల్లేష్, గంధం కృష్ణ, ఆటో నర్సయ్య, కూనమల్ల రాజనర్సు, మట్ట శంకర్, అంబటి కొండాల్, మంగ సంతోష్, మెరుగు కుమార్, పలిగిరి చందర్, సుంకిత సదయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

### జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని జిల్లా పోలీస్ అధికారులను డిమాండ్ చేస్తూ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి పారిపోయారనీ పేర్కొన్నారు. విగ్రహం ను ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు.

### ధ్వంసంమైన విగ్రహం ను మరమ్మతులు

గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహలను జగిత్యాల మున్సిపల్ పక్షాన మరమత్తులు చేపడుతామని చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఓదెల ప్రభాత వార్త.



ఓదెల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1978 1979 లో పదవ తరగతి చదివిన బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన గురువులను ఘన స్వాగతం పలికి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసినారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒక దగ్గర కలుసుకోవడంతో వారు ఆప్యాయంగా పలకరించుకున్నారు ఇందులో ప్రభుత్వ ఉద్యోగులుగా తహసిల్దార్ రిటైర్డ్ సూత్రాల రాజేశం హెచ్ ఎం గా ని రామకిషన్ రాజు రాజకీయంగా మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి కొందరు టీచర్లు గారు మరికొందరు వ్యాపారస్తులుగాను వివిధ రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో శిష్యులను అభినందించి వారికి విద్య నేర్పిన గురువులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గురువులు చంద్రారెడ్డి, విద్యాసాగర్ ,శ్రీధర్ రావు, భూమయ్య, బొంగోని ర్నానారాయణ తాటికొండ రామన్న తాటికొండ మోహన్ రావు గంగిశెట్టి రాజన్న వీరితోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## వారోత్సవాల ముగింపు సందర్భంగా ర్యాలీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రపంచ యాంటి మైక్రోబియల్ వారోత్సవాల ముగింపు సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి నుంచి ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.అన్నప్రసన్న పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించగా, పురవీధుల గుండా ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ మంథని డాక్టర్ రవి కిరణ్, స్థానిక వైద్యులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కిరణ్, క్వాలిటీ మెనేజర్ అనిల్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహార్ రెడ్డి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో మరణించిన కీసరి దేవమ్మ, పుప్పాల గంగాధర్, గిన్నెల రవి కుమార్, బాశెట్టి వేణుగోపాల్ ల కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహార్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వెంగళ శ్రీకాంత్ గౌడ్, మహేష్, రవి, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## కేంద్రం జోక్యం చేసుకొని అప్మెల్‌ను తెలంగాణకే అప్పగించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి అనుబంధ సంస్థ ఎపి హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్ (అప్మెల్)ను తెలంగాణకే అప్పగించేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం సింగరేణి గుర్తింపు యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లకు ఆయన నాయకులు ఎర్రల రాజయ్య, శ్రీనివాస్, వై.లెనిన్, తొడుపునూరి రమేష్ కుమార్, ఎంఎ.గౌస్, ప్రసాద్‌లతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ఓబి కంపెనీలలో ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకే ఉద్యోగాలు కేటాయించాలని, సింగరేణి మెడికల్ కళాశాలలో అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కార్మికుల, కార్మికుల కుటుంబాల సౌకర్యార్థం కొరకు ప్రత్యేకంగా 50 పడకల బెడ్లు, ఐసియూ ఏర్పాటు చేసేలా ఈ నెల 28న జరుగనున్న సింగరేణి స్ట్రక్చర్ సమావేశంలో చర్చించి కృషి చేయాలని వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు.

## సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను ఈ నెల 28న జరిగే స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కృషి చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 అధ్యక్షులు ఎంఎ.గౌస్ కోరారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన 11వ ఇంక్లయిన్ ఫిట్ కమిటీ డెలిగేట్‌ల సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన గుర్తింపు సంఘం ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. 28న కొత్తగూడెంలో జరిగే స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యంతో మాట్లాడి కృషి చేయాలని కోరారు. వినతిలో పేర్కొన్న అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని గౌస్ తెలిపారు. వినతి అందించిన వారిలో డిహెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్, నాయకులు శ్రీనివాస రావు, వై.లెనిన్, రమేష్ కుమార్ తదితరులున్నారు.

## మర్రిచెట్టు నరికివేత

జూలపల్లి,ప్రభాతవార్త:

చెట్లు మానవాళికి ఎంతో మేలు చేస్తాయని మాటను కొందరు వ్యక్తులు తుడిచినట్లుగా వ్యవహరిస్తున్నారు. జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామంలో కొంతమంది వ్యక్తులు రోడ్డు పక్కనే ఉన్న నీడ నిచ్చే మర్రి చెట్లను



గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారని గ్రామస్తులు తెలియజేశారు. ఇలాంటి మొక్కలు నాటాలని నానుడి ఉన్న చెట్లను నరికి వేస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఏళ్ల నుండి ఉన్న మర్రి చెట్టును ఇలా తొలగించడం పై గ్రామ అధికారులు, అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇలాంటివి పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకొని, వారిపై జరిమానా లేదా చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా కార్తీక మాస వన మహోత్సవం

రామగిరి ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శ నగర్ లో గల సానా గార్డెన్లో కార్తీకమాస వనమహోత్సవం ఆదివారం కమ్మ కుల బాంధవులు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాలో గత 50 సంవత్సరాలుగా నివసిస్తున్న ఆంధ్ర నుండి వలస వచ్చిన కమ్మ కుల బంధువుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కమ్మవారి కార్తీక వన మహోత్సవంలో పెద్దపల్లి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న కమ్మ కులస్తులు సుమారు 250 మంది వన మహోత్సవం నిర్వహించి వనభోజనాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉసిరి చెట్టుకు పూజ చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అందరు కలిసి ఒకే చోట కార్తీకమాసం వనభోజనాల్లో పాల్గొన్నారు. ఇందులో పెద్దపల్లి జిల్లాలో నివసిస్తున్న వ్యవసాయదారులు ,సింగరేణి, ఉద్యోగులు ఎన్టీపీసీ,ఎఫ్సీఐ, గోదావరిఖని ,ప్రశాంత్ నగర్, మారుతి నగర్ ,శ్రీరామ్ నగర్ ,నుండి భారీ ఎత్తున తరలివచ్చారు. అలాగే చిన్నారులు చేసిన భరతనాట్యం కూచిపూడి నృత్యం పలువురిని ఆకర్షించింది. అలాగే చిన్నారులకు నిర్వహించారు. క్విజ్ పోటీలను నిర్వహించి చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ కులస్తుల రాష్ట్ర సంఘం కమిటీ సభ్యుడు వేణుగోపాల్ శావ నరసింహారావు, పెద్దపల్లి జిల్లా కమిటీ మన్నె రవికుమార్, కంటిపూడి రామకృష్ణ, ముప్పారపు శ్రీనివాస్, యార్లగడ్డ వెంకట రాంబాబు, కట్ట రామారావు, వెంకటరమణ ,గుడవర్తి గోవిందు ,పెండ్యాల రాంబాబు, సూర్యదేవర జ్యోతి ,మందల వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు కనగర్తి విద్యార్థులు

ఓదెల ప్రభాత వార్త:



అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జూనియర్ కాలేజి గ్రౌండ్ వేదికగా జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ క్రీడల్లో ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని దాసరి పద్మ హమ్మయ్య శ్రీబీళీ కి చెందిన విద్యార్థులు అనవేణ అర్చన లాంగ్ జంప్ లో, తాళ్లపెల్లి రాజ్ కుమార్ కిడ్స్ జావలిను లో,ముద్దమల్ల అజయ్ కుమార్ షాట్ పుట్ రన్ లో బంగారు పథకాలు సాధించి వారు తమ ఉత్తమ ప్రతిభ కనబరిచి డిసెంబర్ 1న మంచిర్యాల లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పల్గొనబోతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

ఓదెల ప్రభాత వార్త



ఓదెల మండల కేంద్రంలో శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు లయన్ పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. సుమారు 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు వారిలో 52 మందికి కంటిలో పొరలు ఉన్నాయని నిర్ధారించారు వారికి చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో వారం రోజుల్లో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ తెలిపారు. వారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పిస్తామన్నారు ఇంకా ఎవరైనా కంటి లో పొరలు ఉంటే నేరుగా సంప్రదించాలన్నారు ఈ కార్యక్రమంలో నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ, డా.సర్వర్ చెరుకు సదానందం పాల్గొన్నారు.

# పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంతో జిల్లా రైతాంగానికి మేలు

## - టెయిల్ ఎండ్ శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్
## - సన్న వడ్లకు 500 రూపాయల బోనస్‌తో రైతులకు అధిక లాభం
## - ఆర్థిక వనరులు సమకూరుస్తూ ఒక్కో హామీ అమలు
## - రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
## - పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ స్థలిని పరిశీలించిన మంత్రి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (ధర్మారం), ప్రభాతవార్త.

పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం ద్వారా జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో నిర్మించే పత్తిపాక రిజర్వాయర్ స్థలాన్ని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్ నిలుస్తుందని అన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు నీటి పారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రాథమిక పనులు ప్రారంభించామని, రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన స్థలం, భూసేకరణ ప్రతిపాదనలు, ఇతర అంశాలతో కూడిన డిపిఆర్ తయారు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే పత్తిపాక రిజర్వాయర్ ద్వారా జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతూ 2లక్షల 40వేల ఎకరాల స్థిరీకరణతోపాటు నూతనంగా 10వేల ఎకరాల ఆయకట్టు వస్తుందని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో అధిక లాభం సమకూరే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గతంలో కూడా జిల్లాకు ఆకట్టు అందించే ఎస్‌ఆర్‌ఎస్‌పి, ఎల్లంపల్లి, వరద కాలువ, మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యాం ప్రాజెక్ట్‌లను తమ హయాంలోనే నిర్మించామని అన్నారు. పెద్దపల్లి జిల్లా రైతుల చిరకాల ఆకాంక్ష పత్తిపాక రిజర్వాయర్ నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, రైతులతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళిక సిద్ధం చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని అన్నారు. వరి పంటకు మద్ధతు ధరతోపాటు సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, గత ప్రభుత్వ హయాంలో ప్రతి బస్తాకు నాలుగు నుంచి ఐదు కేజీలు తరువు పేరుతో మోసం చేశారని, తమ ప్రజా ప్రభుత్వం రాగానే తరుగు లేకుండా పూర్తి స్థాయి పంట కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వంతో మాట్లాడి యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను మంజూరు చేయించారని, తన శాసన సభ పరిధిలోని ఆరోగ్యం, పాఠశాలలు, రోడ్ల నిర్మాణ పనులకు ప్రత్యేక కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, నీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.







# మాజీ మంత్రి హరీష్ రావు కు ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి ప్రప్రథమంగా విచ్చేసిన మాజీ మంత్రులైన సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ లకు ఆదివారం వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు వీణవంక మండల బిఆర్ఎస్ నేతలతో పాటు హుజురాబాద్ నియోజకవర్గంలో ఇల్లందకుంట, హుజురాబాద్, కమలాపూర్ మండలాలల నేతలు మాజీ మంత్రులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అక్కడ నుండి ర్యాలీగా బయలు దేరి మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ ఇంటికి వెళ్లగా వారికి ఘన స్వాగతం పలికారు.

**-- నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రులు....**

వీణవంక మండల కేంద్రానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్‌ల కుమారుని వివాహం ఇటీవల జరుగగా ప్రప్రథమంగా విచ్చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విజయ, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణ్ రావు లు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు రేణుక తిరుపతి రెడ్డి, రాణి సురేందర్ రెడ్డి, పావని వెంకటేష్, మాజీ జడ్‌పిటిసిలు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వీణవంక మాజీ సర్పంచ్ కుమార్, బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

## అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.గత మూడు రోజులుగా సార్గమ్మ,మార్గమ్మ,మహాలక్ష్మమ్మ,పోచమ్మ,పోతరాజుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం చివరి రోజున పోచమ్మ తల్లికి గ్రామస్తులంతా ఉదయత్ పూర్వం బైండ్ల పూజారుల విన్యాసాలతో,యువతి యువకుల కేరింతల మధ్య శివసత్తుల పూనకాలతో మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలిరాగా బైండ్ల పూజారులు గొర్రె పిల్లలను గావు పట్టి బలి ఇచ్చారు.అనంతరం మహిళలు అమ్మవారికి గుడి చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పోచమ్మ బోనాల ఉత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల పెద్దలు,మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీ భూపతి సతీమణి శాంత ఇకలేరు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు గొట్టె భూపతి సతీమణి గొట్టె శాంత (76) అనారోగ్యంతో బాధపడుతూ, ఆదివారం కరీంనగర్ లో మృతి చెందారు.శాంత మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది...గతంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుండి ఎంపీగా భూపతి ప్రాతినిధ్యం వహించారు..వారికి ఇద్దరులు కుమారులున్నారు..అందులో పెద్ద కుమారుడు సుధీర్ బాబు,ప్రస్తుతం రాచకొండ పోలీస్ కమిషనర్ గా పనిచేస్తున్నాడు.మరో కుమారుడు సుమన్ బాబు కరీంనగర్ లో న్యాయవాద వృత్తిలో ఉన్నాడు.. శాంత మృతి పట్ల పలువురు రాజకీయ నేతలు,ప్రముఖులు సంతాపం ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్ళపల్లికి చెందిన భూపతి గత కొంతకాలంగా కరీంనగర్ ప్రయాణంలో నివాసం ఉంటున్నారు.సోమవారం కరీంనగర్ లో శాంత అంత్యక్రియలను,కుటుంబసభ్యులు నిర్వహించనున్నారు...

# ఏండ్ల తరబడి మిషన్ భగీరథ లీకేజీ ?

## వృధాగా పోతున్న నీరు, నిద్ర వీడని అధికారులు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో నిత్యం ఎక్కడో ఒక చోట మిషన్ భగీరథ లీకేజీల దృశ్యాలు నిత్యం మన కంటికి కనిపించడం పరిపాటి అయింది. కోట్లాది రూపాయల ఈ పథకం భగీరథ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వలన నీరు కారుతుంది. ఎయిర్ వాల్, గేట్ వాల్ లీకులు, పైపులు పగిలి పోవడాల వలన పూర్తి స్థాయిలో నీరు గ్రామాల్లోకి సక్రమంగా చేరలేకపోతుంది. ఫలితంగా సామాన్య ప్రజలకు నీరు అందకపోవడం వలన ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారు. చిగురుమామిడి మండలంలోని పాంబండ వెనకాలో గల బోటి గుట్ట ప్రాంతంలోని మిషన్ భగీరథ ఎయిర్ వాల్ గత కొన్ని సంవత్సరాల నుండి లీకవడం వలన కొన్ని ఎకరాలకు సరిపడు నీరు నిత్యం వృధాగా పోతున్న దృశ్యం ఆదివారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఇది కొన్ని సంవత్సరాల నుండి లీకవుతుందని, దీన్ని పట్టించుకునే మిషన్ భగీరథ అధికారి, సిబ్బంది లేరని సమీప ప్రాంత రైతులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. వేలాది రూపాయల వేతనం తీసుకుంటున్న అధికారులు. సిబ్బంది ఏమి చేస్తున్నట్లు ? పథకం ముఖ్య ఉద్దేశ్యం పక్కదారి పట్టడం వలన నష్టపోయేది ప్రజలు కాదా ? దీన్ని అరికట్టే చర్యలు ఉన్నత స్థాయి అధికారులు తీసుకోకపోవడం, నిరంతరం నిఘా, పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. మొదటి నుండి ప్రభాతవార్త దినపత్రిక మిషన్ భగీరథ పనితీరు నిర్లక్ష్యంపై ఎన్నో కథనాలను అధికారులు, ప్రజల దృష్టికి తీసుకువస్తుంది. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది మొద్దు నిద్ర వీడాలని, ప్రజావసరాలు, ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని, ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించి ఆదుకోవాలని, ఎప్పటి మరామ్మత్తు పనులు అప్పుడే పూర్తి చేయాలని చిగురుమామిడి మండల ప్రజలు కోరుతున్నారు.

